మీ అభిమాన పత్రిక
ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని
క్రొత్త మార్పులు గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతిఒక్కరు
చదువదగిన కథలు
విశేషాలు, సమాచారాలు చాలా ఉన్నాయి!!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 163

మంగళవారం 15-9-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS పుటలు : 8 పైసలు

"విశాఖ ఫ్లోర్ మిల్సు" వారి
ప్రఖ్యాతి వెంపిన 'నాగతిబ్రాండ్' మైదా, రవ్వా, అట్టా వస్తువులనే ఎల్లప్పుడు వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్సు
GRAMS 'FLOUR' PHONES OFFICE ....749 MILLS 372
ఉత్తరాంధ్ర శ్రీరామలింగాపురం రోడ్డు, మార్కెట్ యార్డ్, విశాఖపట్నం-2.

302027
File Copy
Dept. of Info. Publicity and Public Relations, Hyd.

ఆహారమండలాలవల్లనే రాష్ట్రాలమధ్య ధాన్యం దరల తేడాలు

కేంద్ర ఆహారమంత్రి ప్రకటన: వీటి రద్దు విషయమై ప్రభుత్వ పరిశీలన

ఏ నిర్ణయమైనా వచ్చేకోతల సమయంలో మాత్రమే అమలు జరుగుతుందని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 :

ఆహార మండలాల ఏర్పాటుమూలంగా వివిధరాష్ట్రాలలో ఆహారధాన్యాల ధరలలో తేడాలు ఏర్పడ్డమే గాక, దొంగచాటు వ్యాపారపద్ధతులకు కూడా దారితీసిందని నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఒప్పుకున్నారు.

"అందుకోసమే ఇప్పుడు ఈ ఆహార మండలాలను వుంచడమా, రద్దు చేయడమా అనే విషయాన్ని గూర్చి ఆలోచిస్తున్నాము. అయితే వచ్చే కోతలకాలంలో మాత్రమే ఈ విషయంపై నిర్ణయం చేయడం సాధ్యం అవుతుంది."

అని శ్రీ సీతారాం జయపూరియా ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం విశదంచేశారు.

వంజాబునుంచి యు. పి. కి. ఇంకా ఇతర రాష్ట్రాలకు గోధుమలు దొంగచాటుగా చేరవేయబడి వ్యాపారం జరుగుతూ వుండటాన్నిగురించి ఇతర ప్రాంతాలలో వంజాబు గోధుమలువిక్కువ ధర పల్కుతూవుండటాన్ని గురించి శ్రీయుతులు బి. ఎన్. భార్గవా, ఎం. వీర. ధారియ, షరీద్, అన్వారీ ప్రభృతులు ఆహార మంత్రిని ప్రశ్నించారు.

ఈ రకం ప్రశ్నలకు సమాధానం ఇస్తూ బియ్యపుమండలాల విషయంలో, వాటిని వుంచడమా, వుంచకపోవడమా "మిక్కిలి త్వరగానే" నిర్ణయం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. గోధుమమండలాల విషయంలో ఈ నిర్ణయమువచ్చే కోతలకాలానికి ముందు జరుగుతుందన్నారు.

మహారాష్ట్రలో వంజాబులో గోధుమల ధరను మంత్రిగారు ఏ విధంగా తగ్గిస్తారు? అని శ్రీ ధారియా అడిగినప్రశ్నకు సమాధానంఇస్తూ, మహారాష్ట్రకుగాని, యు. పి. కి గాని వంజాబునుంచి గోధుమలను పోనీయడం లేదని, ఈ రాష్ట్రాలలోనికి కొంత సరుకు దొంగచాటుగా చేయవేయబడి "ఎక్కువ ధరలకు" అమ్మబడుతున్నవని, ఆ ధరలుప్రామాణికాలు కావని శ్రీ సుబ్రహ్మణ్యం ఖండించేశారు.

శ్రీ షరీద్అన్వారీ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ధరలలో తేడాలు బాగావున్నప్పుడు దొంగచాటు వ్యాపారాన్ని అరికట్టడం కొంత కష్టమని, సరిహద్దులమీదుగా సరుకును ఇంకో ప్రాంతానికి చేరవేయడంలో లాభం కన్పిస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

'అందువల్లనే ఇట్లా ధరలలో కృత్రిమపు తేడాలు తెచ్చిపెడుతున్న ఆహారమండలాలపద్ధతి కొనసాగనియ్యడం లగునా? అన్న విషయాన్నిగూర్చి ఆలోచించవలసివస్తున్నది. ఈ వ్యవహారంలో తగు సమయంలో తగు నిర్ణయం తీసుకోబడుతుంది" అని గూడా ఆయన చెప్పారు.

కాశ్మీర్

ఆయూబ్ చే తిరిగి పెబిసైట్ పాట

కరాచి, సెప్టెంబరు 13: కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి పెబిసైట్ఒక్కటే మార్గంఅంటూ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ వాయూబ్ఖాన్ తిరిగి పాతపాట మొదలుపెట్టారు.

కాలాబ్ డివిజన్‌లోని మాస్టుంగ్‌లో విన్న "ప్రాదేపదిక ప్రజాస్వామ్య" సభ్యుల సభలో మాట్లాడుతూ ఆయన కాశ్మీర్ వ్యవహారాన్నిగురించి ప్రస్తావించారు. భారతదేశంలో కొత్త నాయకత్వం వచ్చిదిగనుక ఈ సమస్యకు పరిష్కారమార్గం కుదరవచ్చునని తాము ఆశిస్తున్నా మన్నారు.

దక్షిణ వియత్నామ్ తిరుగుబాటు విఫలం

సేనానుల మధ్య రాజీ: ప్రధాని ఖాన్‌కు కొన్ని కోరికలు అందజేయటానికి నిర్ణయం

సైగాన్ సెప్టెంబరు 14 :

జనరల్ నూయెన్‌ఖాన్ ప్రభుత్వంపై నిన్న జరిగిన తిరుగుబాటు విఫలం అయింది. ఇవ్వాళ తెల్లవారేసరికి ఆ తిరుగుబాటు నాయకుడు దాసోహమని, జనరల్ ఖాన్ ప్రభుత్వానికి 'విధేయత' ప్రకటించాడు.

జనరల్ ఖాన్‌కు బాటగా నిల్చిన సేనలు, తిరుగుబాటు జరిపినవారూ తెల్లవారుజామున రాజీకి వచ్చారు. దీని ప్రకారం ప్రభుత్వం వెదచేర్చవలసిన కోరికల జాబితా ఒకటి తయారుచేసి సమర్పించబోతున్నారు.

జనరల్ ఖాన్‌కు అండగానిల్చి, మిగతా రాని కూడదీసిన విమాన దళాధిపతి మాయెన్ కావో కైతోపాటు తిరుగుబాటు సేనలను నడిపిన మేజర్ జనరల్ మాయెన్ వాన్ థుక్ ఇవ్వాళ పత్రికాగోష్ఠిలో పాల్గొన్నారు. అప్పుడు ఆయన చాలా దిగాలుపడి దుఃఖిస్తున్నట్లు కనిపించారు.

ఉభయపక్షాల సేనానులూకలిసి ప్రభుత్వానికి అందజేస్తున్న కోరికలలో ముఖ్యమైనవి: (1) పరిపాలనలో కమ్యూనిస్టులకూ, తటస్థవాదులకూ స్థానం వుండరాదు. వారినందరిని ఏరివేయాలి. (2) రాజకీయాలనూ, మతాన్నీ స్పష్టంగా వేరుచేయాలి.

విజానికి నిన్న తిరుగుబాటు అనేది లేదనీ, సేనల కదలిక మాత్రమే జరిగిందనీఏర్ కమ్మోడోర్ కై అన్నారు.

ఇప్పటిపరిస్థితినిబట్టినిన్నటిసంఘటనలమరిగదోడి మానుకొంటే తేలేదేమిటంటే: ప్రభుత్వానికి కొన్ని కోరికలు అందజేయాలని వాలామంది సేనానులు ఒక అభిప్రాయానికి వచ్చారు. వారిలో కొందరు ఆ కోరికలు అంగీకరించేసేందుకు 'బలప్రదర్శనం' కూడా అవసరమని అన్నారు. కాని ఏర్ కమ్మోడోర్ కై ప్రభృతులు కొందరు అందుకు వ్యతిరేకించారు. అయినా కొందరు సేనానులు నిన్న తెల్లవారుజామున సైగాన్‌మీదికి సేనలను నడిపారు. ఆ సేనలను బలపరచటమో, ప్రతిఘటించటమో నిర్ణయించుకోవలసిన విమానదళాధిపతికి వదిలివేశారు. సైగాన్ నగరం మూసివేస్తూ, ఆస్పేలల పాస్తగతం అయినప్పటికీ విమానదళాధిపతి వాటిని ప్రదర్శించింది.

బ్రహ్మసమాజ సంస్థాపకులు కీ.శే. రాజా రామమోహన్‌రాయ్ స్మారకచిహ్నంగా ఈనెల 27-న 15 పైసల తపాలా బిళ్ళను కేంద్రం జారీచేయబోతున్నది.

ఆస్థాన సంగీత విద్వాంసుడు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 14: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీద్వారం వెంకటస్వామి నాయుడుమనవితవర్యతం (పద్మశ్రీ) ఆస్థాన సంగీత విద్వాంసుడుగా నియమించినది. ఈ నిర్ణయం ఇవ్వాళ మంత్రివర్గం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతను సమావేశమై చేసింది. శ్రీనాయుడుగారికి ప్రభుత్వం ఎటా వేయినూట పదిరూపాయల గౌరవభృతి ఇస్తుంది.

సమగ్రకౌలుదారులబిల్లుపై తుదినిర్ణయం వాయిదా

ప్రదేశ్ కాంగ్రెసు, శాసనసభాపార్టీ కార్యవర్గాల నిర్ణయం: ఇతర రాష్ట్రాల విధానాలు పరిశీలించాలి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14 : ఆంధ్రప్రదేశ్ సమగ్ర కౌలుదారులబిల్లుపై తుది నిర్ణయాన్ని వాయిదావేస్తూ కాంగ్రెస్ శాసనసభాపార్టీ, ప్రదేశ్ కాంగ్రెసుసంఘం, కార్యవర్గాల సంయుక్త సమావేశం నిన్న తీర్మానించింది. ఈలోగా ఇంకా వివరాలు సేకరించాలని ఇతరరాష్ట్రాల ముఖ్యంగా మద్రాసు విధానాలు గమనించాలని అభిప్రాయపడింది.

గాంధీభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి పోలీసుశాఖామంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్, మంత్రులు శ్రీ గురుమూర్తి, శ్రీ అంపాటి, ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రభృతులు హాజరైనారు.

చర్చలలో ప్రస్తుత బిల్లుకు సరయిన సమయం రాలేదని, ఇప్పటికే చేసివున్న భూసంస్కరణలు ఇంకా అమలుజరుగులేదని వంపిణీకి లభించే మిగులుభూమి అంచనా వేయబడలేదని సూచించబడింది.అవిభక్త మద్రాస్‌లో ఆంధ్రఒకప్రాంతంగావుండినందున,ఆమద్రాసు భూమిశిస్తు పద్ధతులు వగైరా అనేకం ఇప్పటికీ ఆంధ్రలో అమలులో వున్నాయి గనుక మద్రాసులో భూ సంస్కరణలు ఎలా అమలు జరిగేది సమాదారం కేంద్రంనుంచి రాబట్టాలని సమావేశం నిశ్చయించిందని శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు. ఈ సమగ్రబిల్లులో ప్రణాళికాసంఘం తాను సూచించిన అంశాన్ని చేర్చవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు.

సమావేశంలో పాల్గొన్న ఒకసభ్యుడు ఉత్పత్తికి తగిన మామూలు పరిస్థితులు నెలకొని పెద్ద ప్రాజెక్టులు ఫలితాలు నిచ్చేవరకు ఈ బిల్లును నిలిపివుంచితే మంచిదని సూచించారు. మరోసభ్యుడు ఒకవేళ ప్రభుత్వం ఏ భూమిని ఏ కౌలుదారు సాగుచేస్తున్నదీ గుర్తుపెట్టవుంచినా, ఈ బిల్లు దృష్ట్యా ఏ భూస్వామికూడా ఇక కౌలుదారునుగా భూమిని సేద్యంచేయ నివ్వడని అభిప్రాయపడ్డాడు.

రష్యాలో అధికారపోరాలో నిర్వహించడానికి వెళ్ళిన రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను, మాస్కోలో సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఆప్యాయంగా చెయ్యిపుచ్చుకుని తీసుకు వెడుతున్న దృశ్యం, చిత్రంలో ఎడమవైపునఉన్నవారు సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ అనాస్టాస్ మికోయాన్. —యు.పి.ఐ.)

పంపానది ప్రాజెక్టు

కేంద్రంఅనుమతి లభ్యం: చీఫ్‌ఇంజనీర్ వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 14: తూర్పు గోదావరిజిల్లా అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామి కొండ ప్రక్కనఉన్న పంపానదిపై 32 లక్షల రూపాయలతో ప్రాజెక్టు నిర్మాణంచేస్తే పదివేల ఎకరాలు సాగులోకి వస్తాయని, ఆ ప్రాజెక్టుకు కేంద్రం మంచి మంజూరు వచ్చినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నీటిపారుదల చీఫ్ ఇంజనీరు శ్రీ తంబు మల్లారెడ్డి చెప్పారు.

రాష్ట్రప్రభుత్వంనుంచిమంజూరు రావడంతోటే ఈ ప్రాజెక్టు పని ప్రారంభం అవుతుందని శ్రీ రెడ్డి చెప్పారు.

తాము నేర్చిన విద్యతో స్వదేశానికియథాశక్తి సేవ

లెనిన్‌గ్రాడులో భారతీయ విద్యార్థులకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

లెనిన్‌గ్రాడ్, సెప్టెంబరు 13 :

లెనిన్‌గ్రాడ్, ఇతర రష్యన్‌నగరాలలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు శిక్షణలు సమైక్యతాభావంతో వంటిన కృషిని జరిపే సంకల్పంతో స్వదేశానికి తిరిగివచ్చి, ఒక్క ప్రత్యేకవ్యక్తి, వర్గంయొక్క శ్రేయస్సుకోసం కాకుండా యావత్తు దేశంయొక్క శ్రేయస్సును పెంపొందించటానికి కృషిచేయాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ఉద్బోధించారు.

ఎలక్ట్రోనిక్స్, ఇతర సంస్థల్లో శిక్షణ పొందుతున్న దాదాపు వందమంది భారతీయులను ద్దేశించి మాట్లాడుతూ ఆయన భారతీయులు స్వదేశానికి రాగానే వారిని అప్పటి 'వాతావరణం' బాధిస్తున్నదని తెల్పారు. వారు తర్వాత తమదేశానికి శక్త్యనుసారం సేవ చేయటానికి ఈ చదువుకునే అవకాశాన్ని, విజ్ఞానాన్ని సంపాదించుకునే అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని రాష్ట్రపతి ఉద్బోధించారు. భారత్‌లో కరువు కాటకాలు, దారిద్ర్యం, వైద్యపదుపాయాల కొరత మున్నగు బాధలు ఉన్నాయని, భారతీయులు నాగరికులమని చెప్పకోవటానికి ముందు ఇంకా అనేక చర్యలు తీసుకోవలసి ఉన్నదని ఆయన తెల్పారు.

రాష్ట్రపతి మాస్కోనుండి ప్రత్యేకరైల్లో ఇక్కడకు రాగానే లెనిన్‌గ్రాడువాసులు ఆయనకు ఘనస్వాగతం యిచ్చారు. స్టేషను పతాకాలతో అలంకరించబడింది. ప్రజలు రష్యా, భారతదేశ పతాకాలను ఎగురవేస్తూ రాష్ట్రపతికి స్వాగతం పల్కారు. భారతీయులు పూలహారాలు సమర్పించారు. 'రాధాకృష్ణన్ జిందాబాద్,' 'హిందూ-రుసి భాయ్ భాయ్' వంటి నినాదాలు చేశారు.

పట్టణమేయరు శ్రీ ని. ఇసాయెవ్, పట్టణ కమాండరు జనరల్ కొజోకోవ్, అడ్మిరల్ బైకోవ్ రాష్ట్రపతిని ఆహ్వానించారు. తర్వాత ఆయన స్టేషను ప్లాట్‌ఫారంపై గౌరవవిన్యాసాన్ని తిలకించారు. రష్యన్ బాలికలు రాష్ట్రపతికి, శ్రీమతి లక్ష్మీమీనన్‌కు పూలగుత్తులు సమర్పించారు.

మేయరు డాక్టర్ రాధాకృష్ణన్‌ను ఆహ్వానిస్తూ ఉభయదేశాలమైత్రి యుగయుగాల నాటిదని, అది ఇటీవలికాలాల్లో పూర్తిగా అభివృద్ధిచెందినమాట నిజమేనని, అందుకు ఉభయుల లక్ష్యం శాంతిస్థాపన కావటమేనని ఉద్ఘాటించారు.

శ్రీ రాధాకృష్ణన్ సమయోచితరీతిని సమాధానమిస్తూ ఉభయదేశాల స్నేహసంబంధాలు నేడు మరింత పటిష్టమవుతున్నాయని చెప్పారు. రష్యన్ ప్రాచ్యభాషావేత్తలు భారతభాషాంశాలను ఇరువురు అర్థంచేసుకోవటానికి విశేషంగా తోడ్పడ్డారని, పీటర్స్‌బర్గ్ సంస్కృత శబ్దకోశం ప్రపంచమంతటా ప్రసిద్ధికాంచిందని ఆయన తెల్పారు.

లెనిన్‌గ్రాడు వ్రాసుల గత యుద్ధకాలములో చూపిన ధైర్యసాహసాలకు రాష్ట్రపతి జోహార్లర్పించారు.

ఈ రోజున చలిగా, వానగా ఉంటుందని వాతావరణ సూచన తెల్పిందని, కాని రష్ట్రపతి రావటంవల్ల లెనిన్‌గ్రాడ్‌లో ఎండ వచ్చిందని మేయరు అనటంతో రాష్ట్రపతి కృతజ్ఞత తెల్పారు.

పదేళ్ళ రష్యన్ బాలిక శ్రీరాధాకృష్ణన్‌కు పూలగుచ్చాన్ని సమర్పించి 'నమస్తే' చెప్పింది. లెనిన్‌గ్రాడ్ పాఠశాలలో హిందీ చదువుకుంటున్నానని ఆ బాలిక చెప్పింది. ఆ బాలిక శ్రీమతి లక్ష్మీమీనన్ మెడచుట్టూ ఎర్రని కండువాను చుట్టింది. శ్రీమతి లక్ష్మీమీనన్ పీ పేరేమిటని ప్రశ్నించగా ఆ బాలిక హిందీలో 'నాపేరు స్వెట్లెనా' అని చెప్పింది.

తర్వాత డాక్టర్ రాధాకృష్ణన్ నెవ్‌స్కీ ప్రాజెక్టుగుండా కారులో వెళ్ళారు. బాట కిరువైపుల్లా నిలబడ్డ ప్రజలు జయజయధ్వానాలు చేశారు.

సాయంత్రం రాష్ట్రపతి పెస్కారెవ్‌స్కీ స్మారక శ్మశానవాటికను సందర్శించి అక్కడ గత ప్రపంచ యుద్ధకాలంలో నాజీ సైన్యాల సుదీర్ఘ ముట్టడి సమయంలో పస్తులతో మరణించిన 600 000 మంది లెనిన్‌గ్రాడ్ పౌరుల స్మృత్యర్థం ఒక పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. రాష్ట్రపతి మరణించిన వీరుల గౌరవార్థం ఆ స్మారకచిహ్నం వద్ద మౌనంగా నిలబడ్డారు.

ఈ వీరులకు స్మారకచిహ్నంగా 'మాతృభూమి కొడుకులు, కూతుళ్ళ' సమాధులపై ఉంచటానికి చేతులతో పుష్పగుచ్ఛాలను పట్టుకున్నట్టుగా ఒక స్త్రీ శిలావిగ్రహం చెక్కబడి ఉన్నది. రాష్ట్రపతి ఆ విగ్రహంవద్దకు నడిచి వెళ్తూండగా రష్యన్ సైనిక బ్యాండు చివరి అంతిమయాత్రా గీతాన్ని వాయించారు.

ప్రధానితో జయప్రకాశ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నేడు ప్రధానమంత్రిని కలుసుకొని ఆయనతో బహుగంటలపాటు చర్చ జరిపారు. పాకిస్తాన్‌ఆధ్వర్యంలో తాను ఇటీవల పారిస్‌నాయకులతోను తాను జరిపిన సంభాషణల సారాన్ని, తీరును శ్రీ జయప్రకాశ్ ప్రధానమంత్రికి ఎరుగ పరచినట్లు తెలుస్తున్నది.

ఆసియాలో నాయకత్వం

చైనాకు ప్రతిగా భారత్‌కు ప్రోత్సాహం: హంఫ్రీసూచన

న్యూయార్క్, సెప్టెంబరు 13: ఆసియా నాయకత్వాన్ని వహించగలిగేటట్లు భారతదేశాన్ని పటిష్టం చేయటానికి హెచ్చునసహాయం యివ్వాలని అమెరికా అధ్యక్ష ఎన్నికలలో ఉపాధ్యక్ష పదవికి డెమోక్రాటిక్‌పార్టీ నియమించిన సెనెటర్ హ్యూబర్ట్ హంఫ్రీ సూచించారు.

నవంబర్‌లో జరుగనున్న యీ ఎన్నికలలో డెమోక్రాటిక్ టిక్కెట్టు గెలిచేటట్లయితే, జాన్సన్ పరిపాలనాహయాములో సెనేటర్ హంఫ్రీ కీలకపాత్ర నిర్వహిస్తారని అనుకుంటున్నారు. ఆసియాలో చైనా కమ్యూనిస్టు ధాటికి పోటీగా నిలబడగల ఏకైకశక్తిని 40 కోట్ల జనాభాగల భారతదేశం చుట్టూ నిర్మించవలసి ఉన్నదని అమెరికన్ విధానంపై న్యూయార్క్‌టైమ్స్ పత్రిక విలేఖరితో మాట్లాడుతూ శ్రీ హంఫ్రీ తెలియజేశారు.

శ్రీ నెహ్రూ మృతి వ్రస్తుత ఆహార ప్రతిష్టంభన — యీ జంట అరిష్టాలమూలముగా విషదకరపరిస్థితి ఏదీ ముంచుకురాకుండా అమెరికా నిరోధించాలని ఆయన కోరారు.

భారత్ కేంద్రశక్తిగా వ్యవస్థీకరించే బహుళరాజ్యాలకూటమి ఒక్కటే చైనాను సమర్థంగా నిలబడగలదని ఆయన అన్నారు. ఆసియానూ పరికిస్తున్నప్పుడు భారత్ భూమిని మనము ఎప్పుడూ మనసులో ఉంచుకోవాలన్నారు.

బిశ్వనాథ్‌దాస్‌ను ఒప్పించడానికి పట్నాయక్ యత్నం

ఒరిస్సా శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకత్వం సమస్యపై మంతనాలు

భువనేశ్వర్, సెప్టెంబరు 13 :

శ్రీ బీరెన్‌మిత్రానుంచి ఒరిస్సా శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వం స్వీకరించవలసిందని ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వనాథ్‌దాస్‌కు సచ్చిచెప్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ మిత్రా నేడు ఇక్కడ విలేఖరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈ విషయం ధృవపరచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి, శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి శ్రీ మిత్రా రాజీనామా చేయడానికి కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆమోదించిన సంగతి పాఠకులకు తెలిసిందే.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్, కామరాజు పథకంక్రింద తమ పదవికి రాజీనామా ఇచ్చి ఉండటంచేత మళ్లీ పార్టీ నాయకత్వం స్వీకరించడానికి 'మొగ్గు' చూపటంలేదని శ్రీ మిత్రా అన్నారు.

శ్రీ పట్నాయక్ నిన్న ఢిల్లీ వెడుతూ లక్నోలో ఆగి, ఒరిస్సా శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వం స్వీకరించ వలసిందిగా నచ్చచెప్పేందుకు శ్రీ బిశ్వనాథదాస్‌ను కలుసుకున్నారనికూడా ఆయన తెల్పారు. అయితే ఆ ప్రయత్నం ఫలితం ఏమిటో తెలియలేదన్నారు.

శ్రీ బీరెన్ మిత్రాకు రాజకీయ వారసుణ్ణి ఎన్నుకునే వ్యవహారాన్ని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం శాసనసభా కాంగ్రెసుపార్టీకే విడిచిపెట్టవచ్చునని నేడు అందిన సమాచారాన్ని బట్టి విశ్వసనీయంగా తెలుస్తోంది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేటిరాత్రి ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నప్పుడు ఒరిస్సా నాయకత్వం సమస్యే చర్చించారని తెలుస్తోంది. పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్ ఈ సాయంకాలం ప్రధాన మంత్రిని కలుసుకున్నారు.

శ్రీ బిజూ పట్నాయక్ నేటిఉదయం కాంగ్రెసు అధ్యక్షుణ్ణి కలుసుకుని సుమారు 90 నిమిషాలసేపు సమాలోచనలు జరిపారు. శ్రీ అతుల్యఘోష్‌కూడా అప్పుడు అక్కడే ఉన్నారు.

ఒరిస్సా శాసనసభా కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం స్వీకరించదగు అభ్యర్థుల విషయమై శ్రీ పట్నాయక్ కాంగ్రెసు అధ్యక్షునితో చర్చించినట్లు తెలుస్తోంది. శ్రీ తోమరాజు ఈ సాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ పట్నాయక్ నిన్న తాము లక్నోలో గవర్నర్ శ్రీ బిశ్వనాథ్‌దాస్‌తో జరిపిన మంతనాలనుగూర్చి ఆనకేమీ చెప్పలేదని అన్నారు.

శ్రీ పట్నాయక్ శాసనసభా పార్టీ నాయకత్వానికి పోటీనేసే అవకాశం ఉన్నదా? అని ప్రశ్నించగా, "అలాంటి దేమైనా ఉంటే రేపుగాని, ఎల్లుండిగాని మీకు చెబుతాను" అని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

ఈ నాయకత్వం సమస్యపై తమ అభిప్రాయాలను తెల్పేందుకు, ఒరిస్సాకు చెందిన తొమ్మిదిమంది పార్టీ మెంబరు సభ్యులు రాజధాని కాంగ్రెసు అధ్యక్షుణ్ణి కలుసుకున్నారు.

నాయకుని ఎన్నిక వ్యవహారాన్ని ఈ 18వ తేదీన సమావేశం కానున్న శాసనసభాకాంగ్రెస్ పార్టీకే విడిచిపెట్టదగునని వీరు కాంగ్రెసు అధ్యక్షునకు సూచించినట్లు తెలుస్తోంది.

శ్రీ బిజూ పట్నాయక్‌పై వచ్చిన ఆరోపణలను కాంగ్రెసు అధిష్ఠానవర్గం పరిశీలించి "అలస్యం లేకుండా" తమ నిర్ణయం ప్రకటించాలికూడా వీరు సూచించినట్లు తెలుస్తోంది.

శాసనసభ సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 14: శాసనసభ సమావేశం నవంబరు 18 వ ప్రారంభ మవుతుంది.

వరిపంట మెరుగు: గోధుమ తరుగు

ప్రపంచఆహారసంస్థ వార్షికనివేదిక వివరాలు

రోమ్, సెప్టెంబరు 14:

1962-63 పంటలతో పోలిస్తే, 1963-64 లో ప్రపంచంలో వరిపంట 3 శాతంమాత్రం పెరిగిందని, గోధుమపంట 6 శాతం పడిపోయిందని ప్రపంచ ఆహారసంస్థవారు తమ 1964 నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదిక నేడు ప్రకటించబడింది.

1963-64 లో కొన్ని పంటలు మాత్రం జనాభా పెరుగుదల దీటుగా పెరిగాయి. యుద్ధానంతరం మొదటిసారిగా పాలఉత్పత్తి స్తబ్దంగా వుండిపోయింది. అభివృద్ధిలేదు. ఇందువల్ల వెన్న ఉత్పత్తి దెబ్బతిన్నది. కొవ్వుపదార్థాలు వంట నూనెలు ఉత్పత్తి కొద్దిగా పెరిగింది,

సమస్తంమీద సమీక్షచేస్తే, వరిపంట, మాంసం, కొవ్వు పదార్థాలు, గుడ్లు, కోకో, పొగాకు, (సత్తి, ఉన్ని, వార-పేట ఉత్పత్తి కొత్త ప్రమాణాలను అందుకుంది. అయితే పత్తి, ఉన్ని ఉత్పత్తి కృత్రిమపు వారల ఉత్పత్తికి కొంచెం తగ్గింది వుంది.

కృత్రిమపు రబ్బరు ఉత్పత్తి 'పెరగ్గ' సహజమైన రబ్బరు ఉత్పత్తి తగ్గింది.

వ్యవసాయపు సరుకుల ధరలు 1963 లో బాగా పెరిగాయి. అట్లాగే వీటి వ్యాపారం గూడా పెరిగింది.

అమిత శీతాకాలంవల్ల, వాతావరణ స్థితి బాగా లేకపోవడంవల్ల 1962-63 లో వ్యవసాయోత్పత్తి పశ్చిమ ఐరోపాలోను, తూర్పు ఐరోపాలోను కూడా దెబ్బతింది. పశ్చిమ ఐరోపాలో గోధుమల పంట 15 శాతం పడిపోయింది. వర్షాభావంవల్ల రష్యాలో గూడా గోధుమపంట భాగా దెబ్బతింది.

కావలెను

నెలకు 120 రూ॥ నుండి 220 రూ॥ జీతములుపై టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, P.U.C. H.S.C: S.S.L.C: and Matric Passedor failed(boys&girls)తప్పక పాసయుటకావలెను. 1రు, M.O పంపినప్రాస్పెక్టస్‌అప్లికేషన్ పారంపంపబడును. Principal B.T. & T.T. College, Brodipet, Guntur-2. (Regd. by Govt.

రక్షణమంత్రిత్వశాఖ (డి జి ఐ)
డిపార్టుమెంటు ఆఫ్ డిఫెన్సు ప్రొడక్షన్
సవరణ

ఆంధ్రపత్రిక 7-9-64తేదిన సైనికులకు సంబంధించి వివిధ వుద్యోగములకు ప్రకటించబడిన ప్రకటన నెం. DA-5(6)/64 లో డ్రాఫ్స్‌మన్ (గ్రేడు III)కు కావలసినఅర్హత మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/మెకానికల్ డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో డిప్లమో(డిగ్రీకాదు). ఇతర వివరములు యథాప్రకారము వుండును.
DA 5(7)/64

డిపార్టుమెంట్ ఆఫ్ లైట్‌హౌసెస్ అండ్ లైట్ షిప్స్

మద్రాసురాష్ట్రములో నాగపట్టణమువద్ద లైట్‌హౌస్ గోపురము, యిన్ స్పెక్టర్ క్వార్టర్సు, పవర్‌హౌస్ మరియు సిబ్బంది గృహములు నిర్మించుటకుగాను సీల్డు టెండర్లు డైరెక్టరుజనరల్ ఆఫ్ లైట్‌హౌసెస్&లైట్ షిప్స్, రవాణామంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ వారికి 20-10-1964 వరకు కోరబడుచున్నవి. అంచనా మొత్తము రు. 2,29,710/- టెండరు డాకుమెంట్ల ఖరీదు రూ. 7.50 ఇతర వివరములకు 12-9-64 తేదిగల ఇండియన్ ట్రేడ్‌జర్నల్‌ను చూడండి. DA-7(109)/64

తెల్లమచ్చలకు
ఉచితవైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము 'SOMRAJU' తెల్లమచ్చలను కొద్ది రోజులలో తొలగిచును. సాంఘికసంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్కపాకెట్ ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి.
Shri Nath Chikitsalaya (B)
PO. Katri Saral (Gaya)

శక్తిప్రశ్న - ఉచితం

మీరు ఎట్టివిషయములలో బాధపడుచున్నను మాకు వివరంగా వ్రాస్తూ, 50 పైసల పోస్టల్ స్టాంపులున్ను, మీపూర్తి పేరు, సమీపూరువివరమున్ను, పైంవ్రాసిపంపండి. జ్యోతిష్యంద్వారా తగిన సలహాయును, శాంతిచేయు విధానమును ఉచితంగా పంపుతాము. ఈ ఫోటో గలవారికుమారుడు-ఎన్.ఎ. షరీఫ్, అస్ట్రాలజర్, కుమ్మరిబజార్, నర్సరావుపేట. గుం. జి

దెరు, ఉక్కువస్తువులతయారీలో కొత్తనమూనాలకు కేంద్రం

ఫర్నిచర్ వారప్రదర్శనోత్సవంలో మద్రాస్ మంత్రి శ్రీ వెంకట్రామన్ సూచన

మదరాసు, సెప్టెం 10: ప్రభుత్వ అధ్వర్యంలో నిర్వహింపబడుతున్న దారు, లోహ పరిశ్రమ కేంద్రాలు, మార్కెట్‌లో ముందే ప్రచారంలోఉన్న నమూనాలను అనుకరించిప్రయోజనం లేదనీ, కొత్త నమూనాల రూపకల్పనకు ముఖ్యంగా కృషిజరగాలనీ మదరాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, మంగళవారం సాయంత్రం, రాజాజీ హాలు వద్ద పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఏర్పాటుచేసిన ఫర్నిచర్ వార ప్రదర్శనోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతూ సలహా యిచ్చారు.

కొత్త కొత్త మాదిరుల ఫర్నిచర్ సామగ్రిని రూపొందించటంలో ప్రయోగాలు ఒక ప్రత్యేక సంస్థ అవసరమని మంత్రి నొక్కివెప్పారు..

ఈ సంస్థ నమ్మంలేని ఎర్రతిలో కొంత మొత్తాన్ని వెచ్చిస్తూ ఈ ప్రయోగాలు నిర్వహించాలన్నారు.

ప్రభుత్వంగూడా లాభదాయకంగా వ్యాపారంచేయగలదని నిరూపించటానికి, నిపుణులైన అనేకమంది పనివారికి, శిక్షణ ఇవ్వటానికి ప్రభుత్వం, రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో అయిదారు లోహ పారిశ్రామిక కేంద్రాలను నిర్వహిస్తున్నదని శ్రీ వెంకట్రామన్ విశదంచేశారు. ఈ సంస్థలు తయారు చేస్తున్న చాలారకాల సామగ్రి త్వరితంగా అమ్మకమవుతున్నదన్నారు.

పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ టి.వి. ఎస్.బాలకృష్ణన్, ఆరంభంలో మంత్రికి పూలమాలవేసి స్వాగతం చెప్పారు. ఆరు దారు పని కేంద్రాలు, నాలుగు లోహపు రేకు పని కార్యాలాలు కలిసి తయారుచేసిన వివిధ రకాల వస్తు సామగ్రితో ఈ ప్రదర్శన ఏర్పాటైందని ఆయన తెలిపారు. దారుపని కేంద్రాలు, గిండి, పల్లావరం, కృష్ణగిరి, పెట్టయ్ మన్నార్‌గుడి, కడలూర్‌లలోను, లోహపు రేకు పని కార్యాలాలు, రాజపాలయం, పళని, కుంభకోణం, నెల్లూర్‌లలోను ఉన్నాయి. ఇవిగాక మూడవ ప్రణాళిక అంతానికి జిల్లాలలో 11 లోహపు రేకు పని కార్యాలాలు నెలకొనవున్నాయి.

దారుపని కేంద్రాలుఆరు, 1963—64లో రు 28 లక్షల విలువగల ఫర్నిచర్ సామగ్రిని తయారుచేసి ఉన్నాయి. ఖర్చులకు, యంత్రాల ఆరుగుదల, వడ్డీలాంటి నిధులకు చెల్లించిన మొత్తముపోగా రు 430 వేలు మిగులు తేలింది.

లోహపు రేకు కార్యాలాలు నాలుగు, ఇంత వరకు రు 18 లక్షల 23 వేలు వెచ్చించి ఉండగా, 1963—64లో అవి, రు 34 లక్షల 25 వేల విలువగల వస్తువులను తయారుచేశాయి. ఖర్చులన్నీ పోగా రు 4 లక్షల 50 వేలు మిగులు తేలింది.

పాఠశాలలు, కలాశాలలు, హాస్టళ్లు, ఆస్పత్రులుకార్యాలయాలుగృహోపకరణములయుక్తమైన వివిధరకాలవస్తుసామగ్రులనుతయారుచేస్తాయి వీటినుంచి ప్రత్యేకంగా ఎన్నికచేసిన 250 పైచిలుకు వస్తువులు ఈ ప్రదర్శనలో ప్రదర్శించబడుతున్నాయి.

వీటిలో పాల భాగం వస్తుసామగ్రిని స్వయంగా ప్రభుత్వమే తమ విద్యాసంస్థలకు, ఆస్పత్రులకు, కార్యాలయాలకు కొంటున్నది.

ఈ ప్రదర్శనలో ప్రదర్శితమైన వస్తువుల ధరలు చూచినప్పుడు అవి బాగా తక్కువగాను, మార్కెట్‌లో పోటీకి నిలబడగలిగేవిగాను ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ఈ వస్తువులను తయారుచేయటంవల్ల, ఈ వస్తువుల తయారీని మార్కెట్‌లో, ఇతరవాటికంటే తక్కువ స్థాయిలో స్థిరీకరించటానికి వీలు కలుగుతున్నది. ఈ సంస్థలో పనిచేస్తున్న అధికారులు తదితర పనివారు ఈ వస్తువుల నమూనాను చిత్రీకరించటంలోను వాటికి తుది రూపం ఇవ్వటంలోను ఎంతో శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం తయారుచేసే వస్తువులు, ధృఢంగాను ఎక్కువ కాలం మన్నేవిగాను నిండుగానూ ఉంటాయనే భావం ప్రజల్లో ఉంది. ప్రదర్శనలో ఈ వస్తువులను చూచినప్పుడు అవి వీటన్నిటికీ తోడు ఆకర్షణీయంగాను సొగసుగాను, నాజూకుగాను ఉన్నట్లుకూడా ప్రేక్షకులు తుంది. నక్కని ఫర్నిచర్ సామగ్రిగల గృహమినికైనా అది శోభ గూర్చగలవనటంలో సందేహంలేదు.

కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రిన్సిపాల్ శ్రీ కె.సి.ఎస్.పణికర్, ఆయన సిబ్బంది, వివిధ వస్తువులను ఆకర్షణీయమైన హంగులతో అమర్చుటంద్వారా ఈ ప్రదర్శన జయప్రదం కావటానికి తోడ్పడ్డారు' అని శ్రీ బాలకృష్ణన్ చెప్పారు. లఘు పరిశ్రమల బాయింట్ డైరెక్టరు శ్రీ ఎస్. బాలసుందర్ వందనసమర్పణ చేశారు.

ఈ ప్రదర్శనకు హాజరైన వారిలో వైద్య శాఖ డైరెక్టరు డా.సుకిరాన్ ఉన్నారు.

ఒక రూపాయి నెలగల పేపరు వెయిటు మొదలు, రు 900 ఖరీదుచేసే సోఫా సెట్టు వరకుగల ఈ ప్రదర్శనలో టేకు, ఉక్కు మంచాలు, లిరువాలు డిన్నర్ బల్లలు, కుర్చీలు, ఆస్పత్రి మంచాలు, ఎక్స్‌రే సామగ్రి, లాబొరేటరీ పరికరాలు మొదలైన ఎన్నో రకాల వస్తువులు ఉన్నాయి.

ఈ ప్రదర్శనను 15వ తేదివరకు ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి 8 గంటలవరకు ప్రజలు ఉచితంగా చూడవచ్చు.

ప్రభుత్వ సారాబట్టీల అభివృద్ధి, విస్తరణ

నిపుణుల సిఫార్సు: గోష్ఠిలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12: హైదరాబాద్‌లోను కామారెడ్డిలోనుగల ప్రభుత్వ సారాబట్టీలు పనిచేస్తున్న తీరును కొందరు నిపుణులు పరిశీలించి ఒకనివేదికను అందజేశారని ఎక్సయిజు—మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు తెలిపారు.

ఈ బట్టీలను ఆధునిక పద్ధతులపై అభివృద్ధిచేసి విస్తరింప జేయాలని వారు సిఫార్సుచేసినట్లు మంత్రి వెల్లడించారు. అక్కడ తయారయే రకరకాల సారాయి నమూనాన్ని అభివృద్ధి చేసేందుకు తగుచర్యలు పరిశీలనలో కలవని శ్రీ అప్పారావు చెప్పారు. ఇంకా ఇలా వివరించారు.

"సారాయిపై సాలుసరి లాభం రు. 20 లక్షలదాకా వుంటున్నది. 1964—65 లో ఎక్సయిజు వేలమునకు మంజూరు కాబడిన కల్లుదుకాణాల సంఖ్య 7637. కాని 5494 దుకాణాలు వేలం వేయబడినవి. వాటిపై రు. 50290560 వచ్చింది. ఇది 1963—64 లో రు. 43271902 మాత్రమే. అనగా 16 శాతం పెరిగింది."

కల్లుగీతవారికి సహకార సంఘాలకు 1426 దుకాణాలు తేలాయించాలని నిశ్చయించాం. వీటిలో 364 ఇప్పటివరకు వారికి వదలడం జరిగింది. వాటిపై రాబడి రు. 98 లక్షలు."

"నిరుడు చెట్లపన్ను మొత్తం వసూలు రు. 15622474, నాటుసారాపై సుంకం రు. 130 వేలు. విదేశీమద్యంపై సుంకం రు. 84 వేలు వసూలయింది. వగరంలో ఎక్సయిజు వేలంద్వారా రు. 16 లక్షలు వచ్చింది."

ఆంధ్రప్రాంతంలో 1963—64 లో మొత్తం 2681 సీరా దుకాణాలు వేలం వేయబడినవి. వాటిపై రాబడి వెలకు రు. 873 వేలు. కాని 1964—65 లో వీటి సంఖ్య తగ్గింది. 2145 దుకాణాలుమాత్రం వేలం అయినవి. సాలుసరి రాబడి రు. 7620792 ఇంకా 770 దుకాణాలు వేలం కావలసివున్నవి. ఇప్పటివరకు వసూలయిన చెట్లపన్ను రు. 5802720 నిరుటి వసూలు రు. 165 లక్షలు."

"కొన్నిచోట్ల ఏవో రోపాలున్నా మొత్తం మీద ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం సంతృప్తికరంగానే పనిచేస్తున్నది. కొన్ని అనధికార సంస్థలు అధికారులకు తోడ్పడుతున్నాయి."

విద్యుత్‌కార్మికుల సమ్మె

విషయమై సన్నాహాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 14: పబ్లిక్ వర్క్సు, నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి శాఖలలో పనిచేస్తున్న దాదాపు నాలుగువేలమంది కార్మికులు తమకోర్కెల సాధనకొరకు సమ్మె ప్రారంభించనున్నారు.

ప్రభుత్వం మంజూరుచేసిన కరువుభత్యం సెప్టెంబరు 1 నుండి గాక, ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీనుండి అమలుజరపాలని, పదవీ విరమణ చేస్తున్న 92 మంది కార్మికులకు గ్రాట్యుయిటీ చెల్లించాలనీ, మూడుసంవత్సరాల సర్వీసుగల కార్మికుల ఉద్యోగాలు భద్రంచేయాలని కార్మికులు కోరుతున్నారు.

సమ్మెను జయప్రదంచేయాలని కార్మికసంఘాలూ, సమ్మెను ఎదుర్కొని రాజధాని పౌరులకు కనిపిస్తే ఇబ్బందితో పోరాడ్యాలు కొనసాగించడానికి ప్రభుత్వమూ సన్నాహాలు చేస్తున్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాదు, సెప్టెంబరు 14: నిన్న మధ్యాహ్నం శ్రీ కె. ఎస్. నంబియార్ ఇక్కడకు వచ్చారు. ఆయన రాజభవన్‌లో బస చేస్తున్నారు శ్రీ కె. ఎం. చాలా రాజభవన్ నుండి వెళ్ళిపోయారు.

సెయింటులూక్ ఆంబ్యులెన్సు అసోసియేషను (ఆంధ్రప్రదేశ్) గౌరవ కార్యదర్శి డాక్టర్ ఆల్. కె. భండారి గవర్నరు దంపతులను కలుసుకున్నారు.

నిన్న సాయంత్రం శ్రీమతి సాన్న హ్మా రావు శ్రీ రవీంద్ర భారతిలో హైదరాబాదు దక్షిణభారత మహిళాక్లబ్ వార్షిక దినోత్సవానికి హాజరైనారు.

క్రీడారంగం

తెనాలి 'బ్రిడ్జి' జట్టుకు దక్షిణమండల బిరుదు

గుంటూరు కాంట్రాక్టు బ్రిడ్జి పోటీలు సమాప్తి

గుంటూరు, సెప్టెంబరు 14: ఈ 9 వ యిక్కడి ఎల్. పి. ఆర్: లండన్స్ క్లబ్ వద్ద ప్రారంభమైన దక్షిణ మండల కాంట్రాక్ట్ బ్రిడ్జి రెండవ కాంట్రాక్ట్ బ్రిడ్జి చాంపియన్ షిప్‌ను తెనాలి ఆంధ్రా బ్రిడ్జి అసోసియేషన్ సాధించింది.

ఈ పోటీలు నిన్న సమాప్తమైనాయి. ఆఖరువరుసలో తెనాలి ఎల్. ఆర్. ఎస్. క్లబ్, హైదరాబాద్ ఫతే మైదాన్ క్లబ్‌ను ఓడించి ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకున్నది.

వివిధజట్టుల వరుసక్రమం: ఆంధ్రా బ్రిడ్జి అసోసియేషన్ 18 గెలుపు పాయింట్లు, ఎల్. ఆర్. ఎస్. క్లబ్ 15, ఫతేమైదాన్ క్లబ్ 13, మైసూర్ బ్రిడ్జి అసోసియేషన్ 10, ఆంధ్రప్రదేశ్ బ్రిడ్జి అసోసియేషన్ 4.

ఎలియాన్సీ సాధించినట్లు: ఏ. రాధాకృష్ణమూర్తి (కెప్టెన్), డా. సి. సాంబశివరావు, ఎస్. వెంకటరావు, కె. అప్పారావు, సి. బాలకృష్ణరావు, కె. శ్రీరామమూర్తి.

మేటి జంటలమధ్య జరిగిన పోటీ ఫలితాలు: విజేతలు: పి. తిలక్, కె. వి. సుబ్రహ్మణ్యం, ద్వితీయులు: ఏ. రాధాకృష్ణమూర్తి, కె. శ్రీరామమూర్తి, తృతీయస్థానం: సాలమన్ దంపతులు.

శ్రీ జె. చంద్రమౌళి అధ్యక్షతన నిన్న జరిగిన బహుమతి ప్రదానసభలో గుంటూరు పోలీస్ సూపరింటెండెంట్ నరీమణి శ్రీమతి పద్మజానాయర్ బహుమతులు పంచిపెట్టారు.

వచ్చే సంవత్సరం టూర్నమెంట్లను హైదరాబాద్ అసోసియేషన్ అప్పగించింది.

దక్షిణాదికి పూర్తి ప్రాతినిధ్యం ఉండేటట్లు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లనుగూడా దక్షిణ మండలంలో చేర్చవలసినదిగా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ. రామమూర్తి సూచించారు.
(స్వ. వి.)

సలీమ్ సెంచరీ: మద్రాస్ వైఫల్యం

హైదరాబాద్, సెప్టెంబరు 13: రామచంద్రారావు మెమోరియల్ ట్రాఫీ, అంతర సంఘ క్రికెట్ ఫైనల్‌లో నేడు రెండవరోజు ఆట ఆఖరున హైదరాబాద్ పరిస్థితి బాగా అనుకూలంగాఉంది.

తమ మొదటి ఇన్నింగ్స్‌లో 311 పరుగులుసాధించి, హైదరాబాద్, నేటి ఆట ఆఖరుకు, 57 పరుగులకే ముగ్గురు మదరాసు బాట్స్‌మెన్‌ను కూర్చోబెట్టింది.

పీపీవేలర్ ఎన్ ఎయ్యర్స్ ఎ, పది ఓవర్లలో పదివరుగులకు రెండువికెట్లు కైవసం చేసుకున్నారు.

వర్షంమూలంగా 95 నిముషాల ఆట పోయింది.

క్రితంరోజున మూడుకు 197 పరుగులు చేసిన హైదరాబాద్, తేనిటి విరామ సమయానికి అర్ధగంటముందు బలవుటు అయినారు. గతరాత్రి 97 పరుగులతో ఆజేయుడుగా నిలబడిన సుల్తాన్ సలీమ్ అనే విద్యార్థి 215 నిముషాలలో 145 పరుగులు గావించాడు. మొదటినుంచి చివరవరకు సలీమ్ ఒక నిధమైన ఆత్మవిశ్వాసాన్ని, టీనిని ప్రదర్శిస్తూ తొణకుకుండా ఆడారు. ఈ విద్యార్థి క్రికెట్‌కు ఉజ్జ్వలభవిష్యత్తు ఉంది. 50 పరుగులు సాధించిన వంతాన కృష్ణతో కలిసి నాల్గవ వికెట్‌కు యిరవు 130 అ కూర్చాడు.

మదరాస్ పేస్‌బవులర్ చందీ, ఆఫ్ స్పిన్నర్ గణపతి మూడేసివికెట్లు తీసుకున్నారు.

రామచంద్రన్ అవుటు అయినప్పుడు ఆరు పరుగులవద్ద మదరాస్ మొదటివికెట్‌ను కోల్పోయింది. మరో 51 పరుగులకు మరో రెండు వికెట్లు పడిపోయాయి.

ఆస్ట్రేలియన్ జట్టు పర్యటన: భారతజట్టుకు మద్రాసులో శిక్షణ

బరోడా, సెప్టెంబర్ 14: ఆస్ట్రేలియన్లతో ఆడనున్న భారతజట్టుకు సెప్టెంబరు 24 నుంచి మదరాసులో ఒక వారం రోజులు శిక్షణ ఇస్తారు. ఈ క్రికెట్ టెస్టులలో పాల్గొనగల 20 మంది భారత ఆటగాళ్ళ పేర్లను రేపు ప్రకటిస్తారు.

గత సంవత్సరంనాటి ఎం. సి. సి. పర్యటనవల్ల ప్రయోజనంపొందని అసోసియేషన్లకు ఒక్కొక్కదానికి అయిదేసివేం చొప్పున మంజూరుచేయాలని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు నిన్న బి వ మా వేశంలో నిర్ణయించింది. ఈ అసోసియేషన్లలో ఆంధ్ర గూడా ఉన్నది.

స్టేట్ బ్యాంక్, రాష్ట్రపోలీస్ జట్ల గెలుపు, ఎం. యు. సి పుట్ బాల్

మదరాసు, సెప్టెంబరు 14: నిన్న సాయంత్రం ఎం. యు. సి వద్ద జరిగిన 26 వ వార్షిక ఫుట్‌బాల్ టోర్నమెంట్లో స్టేట్ బ్యాంక్ 8-0 గోలులతో పంజాబ్‌ను, రాష్ట్రపోలీసు జట్టు 7-0 గోలులతో బ్యూల్ (పాడిచ్చ)ను ఓడించాయి. స్టేట్ బ్యాంకుకు చెందిన డి నూజా 4 గోలులు సాధించటం విశేషం.

ఎ. ఐ. సి. సి. ఆహ్వాన సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 13: నవంబరులో గుంటూరులో జరుగనున్న అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశ సందర్భంలో ఒక ఆహ్వానసంఘం ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తమ్మారెడ్డి అధ్యక్షులుగా వారం రోజులలో ఏర్పాటవుతుంది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఆంధ్ర పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ మొదట్లో ఒక చిన్న కార్యవర్గం ఏర్పాటుచేస్తామనీ, తరువాత వివిధజిల్లాల ప్రముఖులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు.

శాసనసభ సమావేశం

హైదరాబాదు, సెప్టెంబర్ 13: ఆంధ్రప్రదేశ్ శాసనసభ నవంబరు మూడవవారంలో సమావేశమవుతుందని తెలిసింది. అప్పటికి గుంటూరు ఎ. ఐ. సి. సి. సమావేశం పూర్తవుతుంది. సమూరు వెలరోజులపాటు సభ సమావేశమవుతుందని ముఖ్యమయిన శాసనవ్యవహారాలను చర్చిస్తామని తెలిసింది. సమగ్ర కౌలుదారీ చట్టంకూడా ఈ సమావేశంలోనే ఆమోదించబడవచ్చు.

నాల్గవ ప్రణాళికలో ఆహారధాన్యోత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: జాతీయ అభివృద్ధిమండలి సమావేశమై నాల్గవప్రణాళికపరంగాని సందర్భాలను అన్నింటిని తేల్చిన అనంతరమే ఆ ప్రణాళికలో అపారధాన్యోత్పత్తి సాధనవిషయమైన లక్ష్యాలు, ప్రమాణాలు నిర్ణయించి బడగలని ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో శ్రీ ఎం. సి. షా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

లక్ష్మణ దాసు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 14: శ్రీలుక లాపు లక్ష్మణదాసు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శిగా నియమించబడినారని అధికార్లద్వారా తెలుస్తున్నది.

మద్రాసు వార్తలు

నగరంలో యథాప్రకారం బస్సు సర్వీసు

మదరాసు, సెప్టెంబర్ 13: నగరంలోను వగన పరిసరాల్లోను బస్సులు తిరిగి నడపటం ప్రారంభించాయి. ప్రభుత్వ రవాణాశాఖ తాలూకు కమ్యూనిస్టు అనుబంధమయిన లేబరు కార్మికయూనియన్ పనివారు, ప్రతిరోజు ప్రారంభించిన సమ్మెను గత్యంతరాభావం విరమించారు. ప్రయాణీకులకు, బస్సులకు రక్షణ కల్పించే విధిత్వం, అన్ని బస్‌డిపోల్లోను పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడ్డది. ఎక్కడా ఏవిధమైన సంఘటనలుగాని జరిగినట్లు వార్తలు రాలేదు.

పోలీసు కమీషనర్ శ్రీ ఎం. సింగారవేలు మాట్లాడుతూ బస్సులు, అన్నిమార్గాల్లోను యథాప్రకారంగా నడుస్తున్నాయనీ నిన్న సమ్మె చేసిన పనివారు తిరిగి పనిలోకి వస్తున్నారనీ తెలియజేశారు. నిన్న బాడిగార్డురోడ్డులోని రవాణా శకటాలశాలవద్ద ఆదెస్టయినవారిలో 33 మంది పోలీసుల లాఠీప్రయోగంలో దెబ్బలు తగిలినవారున్నారు. వీరిలో ఆరుగురిని జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. ఈ సమ్మె సందర్భంలో బస్సులను అటకాయించినందుకుగాను వివిధ స్థలాలవద్ద మొత్తం 126 మంది అరెస్టు అయినారు.

ఆంధ్రపొగాకుతో తుల్యమైన సరుకు: హోసూరులో సాగు

మదరాసు, సెప్టెంబరు 13 వర్జీనియా ఫ్లూక్యూర్డ్ పొగాకును హోసూరు తాలూకాలో సాగు చేయటానికి చేస్తున్న ప్రయత్నాలు జయప్రదమైనాయి. ప్రయోగాత్మకంగా దాదాపు 12 ఎకరాలలో పైరు చేయబడిన పొగాకు, ఆంధ్రప్రదేశ్‌లోని వర్జీనియా ప్రాంతాల్లో తయారయ్యే మేలైన సరుకుతో తుల్యంగా ఉంది.

1964—65 లో పొగాకుపైరు చేసే ప్రాంతాన్ని 40 ఎకరాలకు విస్తరించాలని నిర్ణయించబడ్డది. క్యూరింగుకు కావలసిన సామాగ్రిని సమకూర్చటానికి మదరాసు ప్రభుత్వం, రు 6 వేల ఖర్చుతో 'డబుల్ బారన్'ను ఏర్పాటు చేస్తుంది

భారతకేంద్ర పొగాకు అభివృద్ధిసంఘం, హోసూరులో పొగాకు ఉత్పత్తి కార్యక్రమాన్ని పెంపొందించాలని నిర్ణయించింది మేలైన విత్తనాలను వేదసాండూర్‌వద్ద గల ప్రాంతీయ పరిశోధన కేంద్రంనుంచి సరఫరా చేస్తుంది.

ఆహారధాన్యాల జప్తు

మదరాసు, సెప్టెంబరు 13 ఆహారధాన్యాల కంట్రోలు ఉత్తరపు క్రింద రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోను ముఖ్యంగా తంజావూరు, సేలం, రామనాథపురం, కన్యాకుమారి జిల్లాలలో దాడులు జరిగాయి కంభకోణం' ముత్తుపేటలవద్ద పోలీసు ఇన్‌స్పెక్టర్లు దాడిచేసి 22 బస్తాలు, 79 క్వింటాళ్ల ధాన్యాన్ని జప్తు చేశారు. సేలం పోలీసులు 270 బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రామనాథపురం జిల్లాలో 62 బస్తాలు, కన్యాకుమారిలో 1 బస్తా బియ్యము జప్తు చేయబడ్డాయి.

స్థానికసంస్థల సభ్యత్వం: అయిదేళ్లు ఉండాలని సూచన

మదరాసు, సెప్టెంబరు 13: మోటారు శకటాలపన్ను ఛట్టంక్రింద స్థానిక సంస్థలకు పెన్షనుపరిహారాన్ని యివ్వాలనీ, స్థానిక సంస్థలసభ్యత్వాన్ని మూడేళ్ళనుంచి అయిదు సంవత్సరాలకు పెంచాలనీ శాసనసభకు సమర్పితమైన మండలి సూచించింది.

పురపాలకసంఘాలలో నుంచి నీటిసరఫరా, నుడుగుపారుదల పథకాల రకాలను ప్రభుత్వం, తన స్వంతనిధులనుండే అమలు జరిపాలని, పన్ను ఆంక్షడ ముగిసినమండలి సమావేశం యింకో తీర్మానంలో కోరింది.

బర్మాసుండి మరికొంతమంది భారతీయుల రాక

మద్రాస్, సెప్టెంబరు 12: బర్మాసుండి పదవజట్టు 1379 మంది ఇవాళ ఇక్కడికి చేరారు వీరిలో 800 మందిని గుమ్మడిపూండి శిబిరానికి పంపారు వీరితోటిపి ఇంగవరకు, బర్మాసుండి తిరిగి వచ్చిన భారతీయుల సంఖ్య 14 వేల దాటింది బర్మాయుంచి తిరిగి వచ్చే వారికి ఉద్యోగ కల్పనలో సహకరించవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రి వారి శాఖకు వేర్వేరు నిజ్ఞప్తి వేశారు

సేలంజిల్లా విభజన

మద్రాస్ సెప్టెంబరు 12: సేలం జిల్లాను వచ్చే ఏప్రిల్ 1 నుండి విభజించాలని ప్రభుత్వము యోచిస్తున్నది ఉత్తర సేలంజిల్లాకు ధర్మపురి కేంద్రంగా వుండాలా కృష్ణగిరి కేంద్రంగా వుండాలి అనేది పరిశీలనలో వున్నది

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 14. శ్రీ కొత్తూరు పీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

1	తెల్ల జొన్నలు	75/78
2	చిట్టి జొన్నలు	
3	పచ్చ జొన్నలు	64/66
4.	వుసుపు	125/150
5	కందులు	95/100
6	ఎర్రకందులు. (చిన్నవి)	85/93
7	పెసలు	78/80 50
8	మినుములు.	57 25/60
9	అలకలు	
10.	శనగలు	92/95
11	ఉలవలు	44/45
12	బెల్లము	63/90
13	నిమ్మ	140/165
14.	చింతపండు	70/103
15	ఉలి గడ్డ	30/35
16	గోధుమలు	118/124
17	ఎర్రగోధుమలు	93/94
18	పక్క గోధుమలు	
19	కుసుమలు	73/74
20	నువ్వులు	150/163
21	ఇలాకి పలుక చిన్నది	115/127
22	ఇలాకి పప్పు పెద్దది	148/150
23	ఆముదాలు	79/81
24	పత్తి గింజలు	42/45 25
25	మంచినూనె(10కి గ్రా)	31 50
26	పెద్ద కందిపప్పు	125/130
27	చిన్న కందిపప్పు	120/125
28	మినపపప్పు	78/80
29	పెసరపప్పు	112/114
30	శనగపప్పు	105/110
31	సిరిశనగపప్పు	118 00
32	లంక పప్పు	
33	ధనియాలు	206 00
34	ఇలాకి కాయ.	

వెండి మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 14 మద్రాస రాఘవులుగారు చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధి యాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబర 40080

1 వెండి 1 కిలోగ్రాము రు. 250—00
2 వెండి 10 గ్రాములు రు. 2—55

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాస్, సెప్టెంబరు 14:
వెండి 1 కిలోగ్రాం — రు 256 00
వెండి చిల్లరధర (10 గ్రాములు రు 2 60

పేరుశనగ మూట

మద్రాస గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాముల రెడి రు 263 00

పేరుశనగ పిండి

27కిలోగ్రాముల బస్తా) రు 35 00

అముదం

(100 కిలో గ్రాం
తిరువత్తూరు రు 180 00

పేరుశనగ కాయలు

80 కిలోగ్రాం
బోల్డ్
సుపీరియర్
కోడి ఎబ్బాటి రు 107 109

కొబ్బరిమూట

(16 కిలోగ్రాం)
కిలర్ యం యస్ రు 48 50
ఆరోవ రు 47 75
రాజా రు. 47.75

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1.50; సా: 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

బుధవారం, సెప్టెంబరు 16

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-45 భక్తిరంజని: 7-15 సంకీర్తనం 7-30 ఎమ్. జి. రావు: వీణ 7-45 కె. డి. కటికర్ 8-15 లలిత సంగీతం: 8-30 పేరి సుబ్బారావు: వయోలిన్.

మ. 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-15 బి వలె 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 నిలయిత్ ఖాన్: సితార్ 2-00 కన్నడ (శ్రోతలకు2-20 ఓంకార్ నాథ్ ఠాకూర్.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వలె 7-15 బి వలె 7-30 చిత్ర కదంబం 8-00 (విజయవాడనుండి రిలే) 8-30 కె. డి. కటికర్: ఖయాల్ 8-45 అబ్దుల్ కరీం ఖాన్ 9-45 (నాటక ఉర్దూ) 10-15 కె. డి. కటికర్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -

కలకత్తాలో గోధుమ పిండిమిల్లులపై దాడి

9 మంది యజమానుల అరెస్టు: రు 3 లక్షలు స్వాధీనం

కలకత్తా, సెప్టెంబరు 13: గోధుమలు బ్లాక్‌మార్కెట్ చేయబడుతున్నట్లు వార్తలు అందిన దరిమిలా పోలీసులు నగరంలోని పెక్కు పిండి మిల్లులయజమానుల ఇళ్ల మీద ఈ వేళ ఏకకాలంలో దాడిచేసి, తొమ్మిదిమంది మిల్లు యజమానులను వారి తాలూకు పలువురు వ్యక్తులను దేశరక్షణ సంబంధనలక్రింద నిర్బంధించారు.

ఇద్దరు మిల్లు యజమానుల ఇళ్లలో రుపై లక్షలకు పైగా లెఖ్ఖం, చాలా పత్రాలు పట్టుబడ్డాయని పోలీసులు చెప్పారు. ఈ లెఖ్ఖం "దొంగడబ్బు"ని పోలీసులు విశ్వసిస్తున్నారు.

తాము దాడిచేసిన ఒక ఇంట్లో "దొంగతనంగా తరలించబడుతున్న" రు 80 వేలు పట్టుబడిందనీ, ఇద్దరు వ్యక్తులు మామూలుగా కనుగొనడానికి వీలుకాని రహస్య మందిరంలో దాక్కున్నారనీ పోలీసులు చెప్పారు.

కొందరు పిండిమిల్లు యజమానులు, తమ తాలూకు మనుష్యులతోనూ, బ్రోకర్లతోనూ కలిసి, గోధుమ సరుకులను బ్లాక్ మార్కెట్ చేస్తూ, ఆ సరుకులకు కృత్రిమంగా కొరత సృష్టిస్తున్నారని ఉన్నత పోలీసు అధికారి ఒకరు విలేకరులకు తెలియచేశారు. అపరాధ పరిశోధక శాఖ తాలూకు విభాగ బృందం ఈ మిల్లు యజమానుల కార్యకలాపాలను జాగ్రత్తగా గమనిస్తోంది. ఈ వేకువజామున ఏకకాలంలో పెక్కు మిల్లులపైన, మిల్లు యజమానుల ఇళ్లపైన పెద్దపెట్టున దాడి జరిగింది.

పోలీసులు ఈ సందర్భంలో ఇంకా దర్యాప్తు జరుపుతున్నారు.

విదేశీ ద్రవ్యం కేసులు

రేవు పట్టణాలలోనికొన్ని ప్రముఖ వ్యాపార సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్ వారు జరిపిన దాడుల వలితంగా, ఆ సంస్థలు అనుమతిపొందని విదేశీ ద్రవ్యంతో వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఈ అక్రమ లావాదేవీలమూలంగా దేశం కోల్పోయిన విదేశీ ద్రవ్యాన్ని తిరిగి రాబట్టవలసిందని కేంద్రప్రభుత్వం ఆ వ్యాపార సంస్థలను హెచ్చరించింది. దీనిమూలంగా దేశానికి కొంత విదేశీ ద్రవ్యం సమకూరింది.

పోయిన విదేశీ ద్రవ్యాన్ని ఇలా రాబట్టటమేకాక, అక్రమలావాదేవీలకు పాల్పడినందుకు గాను ఆ కంపెనీలకు జరిమానాలు విధించబడ్డాయనికూడా తెలుస్తోంది.

ధాన్యపు అంగళ్ల లూటీ

56 మంది అరెస్టు

బెంగుళూరు, సెప్టెంబరు 14: ధార్వార్‌కు 8 మైళ్ళలోని గజేంద్రగడ్ పట్టణంలో మొన్న దాదాపు వెయ్యిమంది ఏడు ధాన్యపు అంగళ్ళపైబడి లూటీచేశారు. ఈ సందర్భంలో 56 మందిని అరెస్టు చేయడమైనదని, అంగళ్ళనుండి ఎత్తుకుపోయిన సరుకును పోలీసులు స్వాధీనము చేసుకున్నారని ధార్వార్ డి. ఎస్. పి. విన్న చెప్పారు.

తమవద్ద ఆహారధాన్యాలు విల్వలేవని అంగళ్ళవాళ్లు చెప్పేసరికి, ప్రజలు లూటీ చేశారనీ, వెంటనే పోలీసులు అక్కడికెళ్లి గుంపును చెదరగొట్టారనీ, గజేంద్రగడ్ పట్టణానికి ఆహారధాన్యాలు సప్లయి చేసేందుకు ఏర్పాట్లు చేయడమైనదని ధార్వార్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

26 పుట్లపడు స్వాధీనం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 14: స్పెషల్ బ్రాంచి పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వశ్యేశ్వరరావు (హైదరాబాద్) యిటీవల గంగవరంగ్రామంలో ఒకరివద్దనుండి 20 పుట్ల మొలకలుకులు పట్టు స్వాధీనంచేసుకొని, కావ్వూరు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యంకు అప్పగించారు.

ఈనెల 9వ తేదీన లారీలో తీసుకొనిపోబడుతున్న 6 పుట్లపట్టను కూడా పోలీసులు స్వాధీనంచేసుకున్నట్లు తెలిసింది. ఈ సరుకు, నిల్వలక్రింద ప్రకటించబడనిదట. ఇందుకు సంబంధించి కేసు పెట్టినట్లుకూడా తెలుస్తున్నది.

పాఠశాలల పని రోజులు హెచ్చింపు

విద్యాశాఖ డైరెక్టరు సమర్థన

హైదరాబాద్, సెప్టెంబరు 10: పాఠశాలలు పనిచేయవలసిన రోజులను 200నుంచి 220కి హెచ్చిస్తూ ప్రభుత్వము ఇటీవల జారీచేసిన వుత్తర్వును విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యన్. బుల్లయ్య నేడు సమర్థించారు. ఈ సందర్భమున ఉపాధ్యాయులకు ముఖ్యంగా ఉపాధ్యాయినులకు జిల్లాలకువెళ్ళి పనిచేసేందుకు సిద్ధంగా వుండాలని ఆయన సలహాయిచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థిసమితిని పురస్కరిస్తూ హైదరాబాద్ నగరాల్లోనే, ఉపాధ్యాయులను నియమించడము అసాధ్యమని శ్రీ బుల్లయ్య చెప్పారు.

ప్రారంభములో విద్యార్థిసమితి ఉపాధ్యక్షుడు శ్రీ కె. విక్రం నివేదిక చదివారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రవుల్లచంద్ర టోలియా వందనసమర్పణచేశారు.

ఈ నెల 7 వ తేదీన రాజేంద్రనగర్ (హైదరాబాద్) వ్యవసాయ కళాశాలలో ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులకు రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

చిల్లులు పడ్డ కేంద్ర గిడ్డంగి

రు 8 లక్షలు విలువచేసే సరుకు నష్టం

కలకత్తా, సెప్టెంబరు 14: హుగ్లాలో వున్న కేంద్ర గిడ్డంగికి చిల్లులుపడిన కారణంచేత 8 లక్షల రూపాయలు విలువచేసే సరుకు నాశనమై పోయినట్లు తెలియవస్తున్నది.

ఈ గిడ్డంగిలో రు 30 లక్షలు విలువచేసే సరుకు దాచారు. అందులో ఇట్లా 8 లక్షల రూపాయల విలువచేసే స్టేషనరీ సామాను వృథా అయిపోయింది.

ఈ నాశనమైన సరుకుల్లో టైప్‌రైటింగ్ కాగితాలు, న్యూస్‌ప్రింటు, ప్రింటింగ్‌కాగితం, అట్టలు, మనిలా కాగితం మొదలైనవి వున్నాయి.

ఈ గిడ్డంగి చాలాపాతది. కప్పంతా చిల్లులు పడి వర్షానికి నిల్వలేని స్థితిలోవుంది. 1962 లో దీనిని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆహారధాన్యాలను నిల్వపోసేందుకు అద్దెకు తీసుకొని పనికిరాదని తెలిసి వదిలివేసింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వోద్యోగులు, ఇంకో మంచి గిడ్డంగిలోంచి ఈ సరుకునంతా దానిలోకి మార్చినట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు ఈ ఉదంతాన్నిగురించి దర్యాప్తు జరగగలదని తెలియవస్తున్నది.

నెహ్రూ పేర సలార్‌జంగ్ మ్యూజియంలో హాలు

హైదరాబాద్, సెప్టెంబరు 12: కోటి రూపాయల ఖర్చుతో సలార్‌జంగ్ మ్యూజియంకు నిర్మిస్తున్న భవనములో ఒక విశ్రాంతి అయిన హాలుకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరుపెట్టనున్నారు. ఆ హాల్లో ఢిల్లీనుండి హైదరాబాద్‌కు నెహ్రూ అస్థికలను తెచ్చిన పాత్రను, సంగంలో అస్థినిమజ్జనకు ఉపయోగించిన పాత్రను వుంచుతారు.

విదేశీ ద్రవ్యం బాగా ఆర్జించే:

పరిశ్రమలకు ఎక్కువ దిగుమతి సౌకర్యాలు

మనుభాయ్‌షా వాగ్దానం: ఎగుమతులు అధికం చెయ్యాలని ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఎక్కువ విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించడంలో సహాయకారులుగావున్న పరిశ్రమల అవసరాలకు కావలసిన దిగుమతులకు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తామని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయ్‌షా నేడు ఇచ్చట ఎగుమతి-దిగుమతి సలహా సంఘం ముగింపు సమావేశంలో మాట్లాడుతూ హామీ ఇచ్చారు.

ఈ ప్రసంగంలో శ్రీ షా ఇంకా ఇట్లా అన్నారు: "వచ్చే ఆరునెలలలోను ఎక్కువగా విదేశీ ద్రవ్యం కేటాయింపబడుతుందని నేను ఇప్పుడు హామీ ఇవ్వలేను. అయితే ఎక్కువ సరుకులను ఎగుమతిచేసిన ప్రతిరంగానికి తగు ప్రోత్సాహమాత్రం చేకూర్చబడుతుంది.

"మన ఎగుమతులు ఎక్కువ కావాలి అంటే, విదేశాలతోచేసే వ్యాపారంలో వైవిధ్యాన్ని సాధించాలి. ఇది చాలా ముఖ్యమైన సంగతి ఎక్కువ సరుకులను, పూర్తిగా ఉత్పత్తి అయిన వాటిని, బాగా ఎగుమతి చెయ్యాలి. ఇందువల్ల ఎగుమతుల ప్రామాణ్యపువిలువ పెరగడమేగాక, దేశంయొక్క కృషికి అవసరమైన విదేశీ ద్రవ్యం కూడా లభిస్తుంది.

"నాల్గవ ప్రణాళికాకాలంలో రు 5100 కోట్ల విలువగల సరుకును ఎగుమతి చేయవలసి వుంది. ఈ లక్ష్యాన్ని సాధించగలమనే ఆశిస్తున్నాను. ప్రైవేటు రంగంవారుగూడా ఇందుకోసం ఉత్సాహంతో పనిచేయవలసి వున్నది.

"దేశంలో బ్రహ్మాండమైన ఇనుపగనులు వున్నాయి. అందువల్ల ఉక్కు, ఇనుము బాగా ఎగుమతికాగల అవకాశం ఎప్పటిలాగానే అధికంగా వుండవచ్చు. ఉక్కు పరిశ్రమలు ఎగుమతి దృష్ట్యా మోహరింపబడటం అవసరం. సంవత్సరానికి 20 "యూనిట్లు" ఉత్పత్తి చేస్తే, అందులో 5 "యూనిట్లు" ఎగుమతులను ప్రోత్సహించడానికి వినియోగించి అందువల్ల వచ్చిన విదేశీ ద్రవ్యాన్నిలపరిశ్రమ అభివృద్ధికే వినియోగంచేసే ఆలోచనతో వ్యవహారం నడిపించుకోవలసి వుంది."

మోటారు శకటాలకు అవసరమయ్యే విడిసామానులకోసం నిదే శీ ద్రవ్యాన్ని కేటాయించాలన్న అభ్యర్థనను గురించి మాట్లాడుతూ, విడిసామానుల ఉత్పత్తికి కర్మాగారాలను నెలకొల్పుకొనడం మంచిదని శ్రీ షా సూచించారు.

కైరాన్ కుటుంబం ఆస్తుల సమస్య

రాజ్యసభలో గుప్త సూచన; హోథీ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:— శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ కుటుంబం సంపాయించినట్లు ఆరోపించబడిన ఆస్తులను ప్రభుత్వం వశపరచుకోవాలని రాజ్యసభలో శ్రీ భూపేశ్‌గుప్త చేసిన సూచనను దేశీయాంగ వ్యవహారాలశాఖలో మంత్రి శ్రీ హథీ తిరస్కరించారు.

"ఉత్తర్వు మాత్రం చేత ప్రభుత్వం ఆస్తులను వశపరచుకోలేదు. ఏమి జరిగిన చట్టం ప్రకారం జరగాలి" అని శ్రీ హథీ అన్నారు.

దాప్ కమిషన్ నివేదికాంశాలను అనుసరించి ఉద్యోగస్తుల సంగతులను పరిశీలన చేస్తున్న ప్రత్యేకోద్యోగి నివేదిక అందిన వారం రోజులలో ప్రభుత్వం ఉద్యోగులపై తగు చర్య తీసుకుంటుందని శ్రీ హథీ హామీ ఇచ్చారు.

భారత్ "ఆయుధ నిర్మాణం"

అయూబ్ అభాండాలు

కరాచీ, సెప్టెంబర్ 12: భారత్ ఆయుధాలను సమకూర్చుకుంటున్నందువల్ల ఈ మండలంలో శాంతికి ముప్పువాటిల్లిందని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆరోపించారు.

మాన్టుగ్‌లో ఒకసభలో ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ సరిహద్దు పొడవునా భారత్ సైన్యాలను పెట్టిందనీ, కాశ్మీర్‌లో యుద్ధ విమానాలను అతిక్రమిస్తున్నదని చెప్పారు.

కాశ్మీర్‌లో జనవాక్యం నిర్ధరించబడేవరకు పాకిస్తాన్ విక్రమించదనికూడా ఆయనఅన్నారు.

నూస్కా, సెప్టెంబర్ 12: ఆగ్నేయ ఆసియాలో ఫ్రెంచి విధానాన్ని సోవియెట్‌రాజ్యాధినేత అనాస్టాస్ మికోయన్ నేడు ప్రశంసించి వియత్‌నామ్‌లో అమెరికా సామ్రాజ్యవాదులకు ఓటమి తప్పదన్నారు.

క్రెమ్లిన్‌లో ఫ్రెంచి ప్రతినిధివర్గ సభ్యులతో ఆయన మువ్వటిస్తూ సోవియెట్ ఫ్రెంచి ప్రభుత్వాలు ఒకే విధానం అనుసరించే రోజు రాకమానదన్నారు.

అమెరికాకు భారత రాయబారి

ఎం. జె. దేశాయ్‌ని నియమిస్తారా?

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: అమెరికాకు భారత రాయబారిగా ఈసారి శ్రీ ఎం. జె. దేశాయి నియమింపబడవచ్చునన్న ప్రథ ఇక్కడ బలంగావుంది.

ప్రస్తుతం శ్రీ దేశాయ్ భారత విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శిగా వున్నారు. ఆవదవి నుంచి ఆయన త్వరలో విరమిస్తారు.

అమెరికాలో భారత రాయబారిగా ఇప్పుడు శ్రీ బి. కే. నెహ్రూ పనిచేస్తున్నారు. ఆయన త్వరలోనే ప్రఖ్యాతమైన ఒక అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో పెద్ద ఉద్యోగాన్ని స్వీకరింపబోతున్నట్లు తెలుస్తున్నది.

ఆ కారణంచేత అమెరికాలో భారత రాయబారిగా పనిచేసేమనిషి కావాలి. ఈసందర్భంలో కేంద్రం శ్రీ ఎం. దేశాయ్ పేరును ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది,

అయితే ఇంతవరకు ఈ వ్యవహారంలో ఖరారైన నిర్ణయం ఏమీ జరగలేదు.

ప్రభుత్వ రంగంలో ట్రాక్టర్ల ఫ్యాక్టరీ

లూథియానా, సెప్టెంబరు 13: పాలుకు 30 వేల పెద్దరకం ట్రాక్టర్లు, ఒకలక్ష మరనాగాళ్లు, ఉత్పత్తి చేసేందుకు సమర్థమైన బ్రహ్మాండమైన కర్మాగారం అద్యతన భవిష్యత్తులో ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడగలదని నిన్న ఇచ్చట జరిగిన జిల్లా రైతుల సమావేశంలో కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెలడి చేశారు.

ఈ కర్మాగారాన్ని బహుశా పంజాబులో స్థాపించవచ్చునని, వ్యవసాయం విషయంలో పంజాబు సంతృప్తికరంగా ఉత్పత్తిని సాధించిందికనుక, ఈ కర్మాగారం స్థాపన సందర్భంలో ఈ రాష్ట్రంలో యోగ్యత విధిగా పరిశీలింపబడుతుందని ఆయన చెప్పారు.

క్రిమిసంహారకాలైన మందులను పొలాల మీద చల్లడానికిగాను అమెరికానుంచి 100 విమానాలు సంపాదించబడుతున్నవని, ఈకార్యక్రమం మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రాతిపదికను కొనసాగింపబడుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఎరువులు, క్రిమిసంహారకాలు ఉత్పత్తిగాను ప్రభుత్వం కొత్త కర్మాగారాలను నెలకొల్పగలదని చెప్పారు.

లాలా లజపత్‌రాయ్ శతవర్ధంతి

హైదరాబాద్, సెప్టెంబర్ 12: లాలా లజపత్‌రాయ్ శత వర్ధంతి ఉత్సవాల సందర్భములో శాసన మండలి అధ్యక్షుడు శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను వారి బవలో శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, ఎన్. చెన్నారెడ్డి, శ్రీ అబ్దుల్ అలీఖాన్, శ్రీ యుడ్‌పీడ్, ప్రచారశాఖ డైరెక్టరు శ్రీ టి. రామచంద్రరావు సమావేశమై లాలా లజపత్‌రాయ్ దేశానికి చేసిన సేవను సంస్మరించి వారి శత జయంతి రాష్ట్రంలో అర్హమైన రీతిన జరపాలని తీర్మానించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షులుగా ఆ ప్రాంతములోని పార్లమెంటు సభ్యులు, శాసన సభా సభ్యులు, శాసన పరిషత్‌సభ్యులు, పురపాలక సంఘంలోని ఇద్దరు, ముగ్గురు సభ్యులు, ఇద్దరు అయా సంఘాలు సూచించే సభ్యులు హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ కలెక్టరు, జిల్లా ప్రజా సంబంధాల ఉద్యోగితో జిల్లా సంఘాలు ఏర్పడుతాయి.

జంట నగరాల్లో ఉత్సవాలు జరపడానికి సెప్టెంబరు 17 వ తేదీన శాసనమండలి అధ్యక్షుని అధ్యక్షతను సా. 4 గంటలకు ఒక సభ జరుగుతుంది. ఆ సమావేశానికి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ పూడిపాటి హనుమంతరావు, శ్రీ కె. వి. రంగారెడ్డి, వాణిజ్యమండలి అధ్యక్షుడు, రాజకీయపక్షాల అధ్యక్షులు, మేయరు, డిప్యూటీ మేయరు, రిజిస్ట్రారు హాజరవుతారు. సెప్టెంబరు ఆఖరులోగా ఈ ఉత్సవము జరిగే ఏర్పాట్లు చేస్తారు. లజపత్‌రాయ్ సంస్మరణ సంచికను వేయడానికి తీర్మానించబడింది.

బోనస్ కమిషన్ సిఫారసులు యథాతథంగా

ఆమోదించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ తరఫున ఒక ప్రతినిధివర్గం ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని, కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్యను నేడు కలుసుకొని బోనస్‌కమిషన్ మెజారిటీసభ్యుల సిఫారసులనే ఆమోదించవలసిందిగాకోరారు. తిరిగి సోమవారం కలుసుకొంటారు. ప్రతినిధివర్గంలో శ్రీ కాశీనాథ్‌పాండే, ఎస్. ఆర్. వాసవాడా మొదలైనవారు కలరు.

శంకర్ సభలో అల్లరి: గేలి

ఎర్నాకులం, సెప్టెంబరు 13: రాత్రి ఇచ్చట జరిగిన బహిరంగసభలో మాజీముఖ్యమంత్రి శ్రీ శంకర్ ఉపన్యసిస్తూవుండగా జనం అల్లరిచేశారు. గేలిచేశారు. పుత్కారాలు చేశారు.

ఆయన మాట్లాడుతూ వున్నంతసేపు ఈ అల్లరి ఇట్లానే జరిగింది.

శ్రీ శంకర్ తమ ప్రసంగంలో 15 మంది కాంగ్రెస్ తిరుగుబాటువార్ల ప్రవర్తనను విమర్శించారు. ఆ 15 మంది బాధ్యత తెలియకుండా ప్రవర్తించారని అన్నారు.

స్వామినగలుహరించిఫిర్యాదు చేసిన ఆలయోద్యోగి అరెస్టు

మధురై, సెప్టెంబరు 14: స్వామి ఆభరణాల అపహరణనుగురించి పోలీసులకు ఫిర్యాదుచేసిన ఆలయోద్యోగి, స్వయంగా అరెస్టయిన ఉదంతం నిన్న యిక్కడ తెలియవచ్చింది. పోలీసు కుక్కల సహాయంతో యీ అరెస్టు జరిగింది. పోయిన నగలుగూడా అతనిపద్దనుంచి స్వాధీనం చేసుకొనబడ్డాయి.

రామ్నాడ్‌జిల్లా తిరుపత్తూర్ పోలీసు ప్రాంతానికి చెందిన కాండవరాయన్‌పేటలో ఒక దేవాలయంలో పనిచేస్తున్న మణియగార్ అనే వ్యక్తి యీ ఫిర్యాదుచేశాడు. వెంటనేమధురై నుంచి యువరాణి, పరశురామ్ అనే రెండు పోలీసు కుక్కలు గ్రామానికి రప్పించబడ్డాయి. కుక్కలు గుడినుంచి వాసనపట్టుకుంటూ వెళ్ళి ఆళ్వారు ఫిర్యాదుచేసిన మణియగారినే పట్టుకున్నాయి.

తరువాత, పోలీసులు అతనిని అరెస్టుచేసి, ఆయననుంచి నగలు స్వాధీనంచేసుకున్నారు.

చైనాలో జైళ్లు నరకాలు

'బోర్బా'లో వ్యాస పరంపర

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 13: చైనాలో జైళ్లు నరకాలు. న్యాయవిచారణ ఒక నాటకం అన్న విషయాన్ని వ్యక్తంచేస్తూ యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టి పత్రిక "బోర్బా" కొన్ని వ్యాసాలు ప్రకటించింది.

చైనా జైళ్లలో ఖైదీలకు భోజనం వుండదు. వెట్టిచాకిరీ చేయవలసివుంటుంది. బుద్ధిశుద్ధి జరుగుతుంది. బెదిరింపులు—తాలింపులు ఎడాపెడా సాగుతూవుంటాయి అని ఈ వ్యాసాలలో వెల్లడిచేయబడింది.

న్యాయవిచారణను గురించి వ్రాస్తూ ఇందులో న్యాయమూర్తి, డిఫెన్సు న్యాయవాది ప్రాసిక్యూషన్ పనిని నిర్వహిస్తూవుంటారు అని ఈ వ్యాసాలు చెబుతున్నాయి.

యుగోస్లావియా తాలూకు నావికులు ఇద్దరు చైనాలో ఆరుసంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించివచ్చారు. షాంఘైలో ఒక చైనా అమ్మాయిని చెరిచినట్లు వీరిమీద ఒక ఆరోపణ బకాయించబడింది. ఈ నావికుల అనుభవాలు ఆధారంగా "బోర్బా" పత్రిక 13 వ్యాసాలు ప్రకటించింది.

శిక్షణ పొందుతున్న టీచర్లకు జీతాలు

ప్రభుత్వ ఆలోచన: రు. 3½ లక్షల అదనపు ఖర్చు: ప్రతినిధి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 13:

శిక్షణ పొందుతున్న ఎలిమెంటరీ, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు ఈ ఏడాది, జీతాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ప్రతినిధి ఒకరు విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన పిదప స్పష్టం చేశారు.

తెలంగాణాలో ఇలా శిక్షణ పొందుతున్న సుమారు వేయిమందికి జీతాలు చెల్లించాలంటే రు. 3½ లక్షలవుతుందని, తెలంగాణా పొందిన శిక్షణల ప్రకారం ప్రభుత్వమే శిక్షణ ఖర్చును పూర్తిగా భరించాల్సివుందని చెప్పారు. హాస్టల్ నివాసం తప్పనిసరి అవుతున్నందున ఖర్చులను అభ్యర్థులు భరించలేకున్నారని, వారి పరిస్థితి చాలా అనిశ్చితంగా వున్నదని తెలుస్తున్నది.

'మండలి' రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంలో పూర్తిగాంపు, సభ, జరిగాయి. శ్రీయుతులు జి. జనార్దన రెడ్డి, పి. వి. రామకృష్ణరావు, వి. ఆర్. అవధాని, బి. అమృతరాజు, కె. యాదవ కిషన్‌రావు, ఆర్. కిష్టయ్య, పి. నారాయణ, ప్రసంగించారు. నిధి వసూళ్లుజరిగాయి. ఉపాధ్యాయ సంక్షేమ అధికారులను నియమించాలని, వైద్య సౌకర్యతి, సౌకర్యాలను గ్రామాలకు విస్తరించేయాలని కోరుతూ తీర్మానించారు.

సన్యాల్ హత్యా నేరంపై దర్యాప్తు

ముగ్గురిని రిమాండ్‌లో ఉంచుతూ ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: సొలిసిటర్ జనరల్ శ్రీ హెచ్. ఎస్. సన్యాల్ హత్య సందర్భంగా నన్న అరెస్టుచేసిన ముగ్గురు వ్యక్తులను నేడు మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచటం జరిగింది, అక్టోబర్ 21 వ తేదీవరకూ రిమాండ్‌లో ఉంచవలసిందిగా పోలీసులకు మేజిస్ట్రేట్ ఉత్తర్వు జారీచేశారు.

శ్రీ సన్యాల్ ఇంటివద్దనివాళ్లలో ఒకడైన హరిని పోలీసులు బుధవారంనాడు అరెస్టుచేశారు. అట్లాగే ఈనెల టిహార్ సెంట్రల్ జైలుకు పంపారు. సెప్టెంబరు 20 వ తేదీ వరకూ అట్లాగే రిమాండ్‌లో ఉంచుతారు.

ఈలోగా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్. ఎస్. బస్, మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, తదితర ఉన్నతాధికారులు నివసిస్తున్నప్రాంతంలో అత్యధికపోలీసు గస్తీ ఏర్పాటులేశారు.



పల్లులను సర్వనాశనం చేస్తుంది

బాయర్ (ఇండియా) లి.

డాల్ఫ

పంపిణీదారులు: జెఫ్రీ మేనర్స్ & కంపెనీ లిమిటెడ్

MAY WE PICKLE YOUR STEEL?

No kidding! Because pickling is just part of the process of galvanising.

And, talking of galvanising, that is one of the many things we do. We galvanise anything from a pin to a girder.

Of course, when we do something, we do it well—very well, indeed!

Got any galvanising problems? Stop worrying and send them on to us.

LINE EQUIPMENTS PRIVATE LIMITED
Mechanical And Structural Engineers And Hot Dip Galvanisers,
Government Press Post, SHORANUR, Kerala State.

BANS/LE-1

నక్షత్ర ఫలితములు

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో మీ భాగ్యోన్నతి సూచిస్తున్నవి

మీరు నక్షత్రఫలితాలు గమనిస్తారా? వగటికలలు కంటారా? మీ కలలు నిజమయ్యేట్లు చేయుటకు పిఎన్‌బికి అవకాశం ఇవ్వండి. పిఎన్‌బి యందు మీరు క్రమంగా డబ్బు నిల్వచేస్తే, మీ కలల్లోపలెవే మీ డబ్బు అద్భుతంగాపెరిగి, మీ భవిష్యత్తు భాగ్యవంతం కాగలదు. మన దేశమంతా విస్తరించియున్న పిఎన్‌బి బ్రాంచీలు 441 లో యెక్కటైనా విళ్ళండి. అన్నటి సిబ్బంది మీకు సంతోషంతో సహాయపడెదరు.

ప్రజలు నమ్మకముంచదగిన బ్యాంకు

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్

నేటి ఇండియా బ్యాంకింగు వ్యవస్థలో పెద్దరికం వహించున్న పేరు.

SUTLPNB-1134-A

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ భాద్రపద శు॥ నవమి 1964సం॥ సెప్టెంబర్ 15 మంగళవారం మం॥ నవమి సా. 6 44; మూల ప 10-35; వర్జ్యం ప. 8-46 ల 10-35 కు; వర్జ్యం రా. 9-21 ల 11-9 కు.

శు॥ దశమి సెప్టెంబర్ 16 బుధవారం బు॥ దశమి రా. 8-57; పూర్వాషాఢ ప. 1-28; వర్జ్యం రా. 10-17 ల 12-3 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ భాద్రపద శు॥ నవమి
మంగళవారం

దక్షిణ వియత్నాం

దక్షిణ వియత్నాంలో మళ్లీ మరొక సైనిక తిరుగుబాటు జరిగింది; ఈ మధ్య ప్రభుత్వాధికారం సైన్యం హస్తగతమైన తరువాత, సైన్యంలో బహు నాయకత్వం మూలంగా ఏ క్షణాన ఏ సైనికవర్గం తిరుగుబాటు చేస్తుందో ఊహించలేనంత అధ్వాన్నంగా అక్కడి పరిస్థితి తయారైంది. గ్రీన్ నవంబర్‌లో దీన్ జెం హతానంతరం సైన్యం జరిపిన మూడవ తిరుగుబాటిది. దీన్ జెంను కూలదోసి జనరల్ డాన్ వాంగ్ మిన్ అధికారంలోకి రాగా, అతనిని పడగొట్టి జనరల్ ఖాన్ అధికారం చేపట్టారు. ఇప్పుడు జనరల్ ఖాన్‌ను తొలగించడానికి జరిగిన ప్రయత్నమిది. అదృష్టవశాత్తు ఈ తిరుగుబాటు ఎంతో ఆకస్మికంగా జరిగిందో, అంత ఆకస్మికంగానే అంతరించిపోయింది.

ఈ తిరుగుబాటు ఇలా ఇంతతొందరగా సమసిపోవడంలో ఆశ్చర్యంలేదు. ఎందుచేతనంటే ఈ తిరుగుబాటులో పాల్గొన్నది ఏదో ఒకటి రెండు డివిజన్ల సైన్యం మాత్రమే. వైమానిక దళబలాలు సహా సైన్యంలో అధికభాగం ప్రధాన మంత్రి జనరల్ ఖాన్ అండనే ఉండిపోయింది. పైపెచ్చు తిరుగుబాటు లేవదీసినది అల్పసంఖ్యాక మత వర్గానికి చెందిన కాథలిక్ సేనాధికారులు. దేశజనాభాలో నూటికి 70 వంతులు బౌద్ధులు; సైన్యంలో కూడ బౌద్ధమతానికి చెందినవారి సంఖ్య ఎక్కువ. అటువంటప్పుడు ఒక వేళ ఈ తిరుగుబాటు తాత్కాలికంగా నెగ్గినా ఆట్టేకాలం నిలువలేదన్నది యథార్థం. ఇదివరలో దీన్ జెం కాథలిక్ నియంతృత్వం ఈవిధంగానే అంతరించింది. ఇటీవల కాథలిక్ వర్గం ప్రాబల్యానికి లొంగి నియంతి కావాలని ప్రయత్నించిన ఇప్పటి ప్రధాని ఖాన్ ప్రభుత్వం దాదాపు పడిపోయినంత పని అయింది. బౌద్ధప్రజావర్గాల ప్రదర్శనలకు జంకి, తను నియంత అవడానికి వీలుగా తయారుచేసిన రాజ్యాంగాన్ని రద్దుచేయడం, అధ్యక్షపదవినుంచి వైదొలగడం తెలిసినదే. ఆయన తిరిగి ప్రధానమంత్రిత్వం స్వీకరించడానికి ప్రజలు-అంటే అధికసంఖ్యాకులైన బౌద్ధులు ఒప్పుకున్నారంటే-ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటానని, ప్రభుత్వాన్ని మరలి రెండు నెలలలోగా సైన్యంలోకి వెళ్లిపోతానని ఆయన హామీ ఇవ్వడం వల్లనే. సైన్యంలో శమబలం, దేశంలో ప్రజలమనస్థితి సరిగా అర్థంచేసుకుని ఉండుంటే కాథలిక్ సేనానులు ఈ నిరర్థకమైన తిరుగుబాటుకు సాహసించి ఉండేవారేకాదు.

అయితే ఈ తిరుగుబాటుకు ప్రోద్బలంఅంతా కాథలిక్కులది. వీరిలో ఎక్కువమంది ఉత్తర వియత్నాంనుంచి శరణార్థులుగా పారిపోయి వచ్చిన బృందము. దేశ జనాభాలో అల్పమాత్రమై ఉండికూడా ప్రభుత్వాన్ని చేజిక్కించుకుని బౌద్ధులపై నిరంకుశాధికారాన్ని చెలాయించాలన్నదే వీరి ఆకాంక్ష. దీన్ జెం హయాంలో బౌద్ధులపై సాగిన దారుణ హింసాకాండకు, క్రితంనెల దేశంలో అనేకచోట్ల జరిగిన బౌద్ధజన్యాలకు వీరే కారకులు.

అధికారం సైన్యం చేతుల్లో ఉండి, ఆ సైన్యంలో ఇలా మత వర్గాల ప్రాబల్యం పని చేస్తున్నంతకాలము, సైనిక తిరుగుబాటులు తప్పవు. ఈ తిరుగుబాటులు, స్వేచ్ఛ ప్రజాస్వామ్యాల పరిరక్షణపై వియత్నాంలో సైన్యాలు సహా దింపి సహాయపడుతున్న అమెరికాకు కూడా ప్రతిష్ఠ చేకూర్చేవిగావు. కనుక ఇప్పుడు దక్షిణ వియత్నాంలో జరూరుగా జరగవలసినది ప్రజాప్రభుత్వస్థాపన. ఇటువంటి ప్రభుత్వం ఏర్పడితప్పుడు దేశంలో పరిస్థితి చక్కబడటమేగాక వియత్ కాంగ్ గెరిల్లాలను, ఉత్తరవియత్నాం దండయాత్ర ప్రమాదాన్ని సమర్థంగా ఎదుర్కోగలగడం సాధ్యమౌతుంది.

మిగ్ విమానాలు

సత్వర నిర్మాణానికి చర్యలు: భారతీయులకు శిక్షణ

న్యూఢిల్లీ, సెప్టెం 13: భారత దేశంలో మిగ్ ప్రాజెక్టును సత్వరం అమలుజరపటానికి, రక్షణమంత్రి శ్రీ చవన్ మాస్కో దర్శించినప్పుడు, భారత సోవియట్ యూనియన్ల మధ్య ఒప్పందం కుదిరింది.

భారతదేశానికి మరికొన్ని మిగ్ విమానాలను సప్లయి చేయటానికి కూడా సోవియట్ యూనియన్ అంగీకరించినట్లు తెలియవచ్చింది.

మిగ్ ప్రాజెక్టుకు కావలసిన సమస్త సామగ్రిని మాత్రమేకాకుండా సాంకేతిక నిపుణులను గూడా సోవియట్ యూనియన్ సప్లయి చేస్తుంది. సోవియట్ నిపుణులు, భారతీయులకు శిక్షణ యిస్తారు.

మిగ్ విమానాల నిర్మాణంలో కొత్తగా సాధించబడిన అభివృద్ధి విషయాలను సంబంధించిన సమాచారాన్ని గూడా సోవియట్ యూనియన్ భారత్‌కు అభిషేకపడేస్తుంది.

పర్వత ప్రాంతాలలో యుద్ధానికి ఉపయోగపడే తేలికరకం రష్యన్ టాంకులు పనిచేసే తీరుచూచి భారత సరాసరి జనరల్ ఎస్. చౌదరి సంతృప్తి ప్రకటించినట్లు తెలుస్తున్నది. ఆ టాంకులను కొనటానికి భారతదేశం నిర్ణయించేముందు రక్షణ పరిశోధనాలయాలు సోవియట్ యూనియన్ యివ్వజూపిన మొత్తం పరిశీలించి కొంటుంది. సోవియట్ యూనియన్ ఎంతమొత్తాన్ని యివ్వజూపిందీ రహస్యంగా ఉంచబడుతున్నది.

ప్రస్తుతానికి సోవియట్ యూనియన్‌నుంచి జలాంతర్గామినిగాని, యుద్ధ నౌకలనుగాని, డిస్ట్రాయర్లనుగాని కొనే విషయంలో భారతదేశం యింకా ఎట్టి నిర్ణయానికి రాలేదు.

మిగ్ విమానాల తయారీకి భారతదేశం మూడు ఫ్యాక్టరీలను ఒరిస్సాలోని కోరాపుట్టి వద్ద రెండవది మహారాష్ట్రలో నాసిక్‌వద్ద మూడవది హైదరాబాద్‌వద్ద నిర్మిస్తున్నది. మొదటి రెండు ఫ్యాక్టరీల విషయంలోను సి. ఎల్. నరసింహమైనవనులు అప్పుడే ఆరంభమైనట్లు భారత రక్షణకు లోహ విమానాల తయారీకి త్వరలో ప్రారంభించటానికి వీలుగా లోహ పనులను యిప్పుడు త్వరితగతిన జరిపించినున్నట్లు తెలియవచ్చింది.

ఢిల్లీకి స్వరణ్ సింగ్ పునరాగమనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: సీలోన్‌లో 3 రోజులపాటు గడిపి విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు.

హాంకాంగ్, సెప్టెంబరు 13: చైనా పార్లమెంటు సభ్యుడుగా శ్రీ మావ్ సే టుంగ్ ఎన్నిక అయినారు. చైనా ప్రధాని శ్రీ చౌ. అధ్యక్షుడు శ్రీ షవేచి ప్రభృతులు గూడ ఎన్నిక అయినారు.

'హిందూ మహాసముద్రాన్ని అణురహితమండలంచేయాలి'

సిరిమావో అభిప్రాయంతో స్వరణ్ సింగ్ ఏకీభావం: కాని ఇంకా పరిశీలించాలని సూచన

కొలంబో, సెప్టెంబరు 13:

హిందూ మహాసముద్రాన్ని కూడా అణురహిత మండలంగా చేయటం వాంఛనీయమని శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే వెల్లడించిన భావంతో భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఏకీభవించారు. కాని ఈ విషయాన్ని ఇంకా ఆలోచించాలని ఆయన సూచించారు.

ప్రపంచంలో వుద్రిక్తతలను ఉపశమింపచేయటానికి, యుద్ధాన్ని నివారించటానికి, అంతర్జాతీయ సంఘర్షణలను పరిష్కరించటానికి విబంధవిధానము, శాంతియుత సహజీవనసిద్ధాంతమే ఉత్తమ మార్గమని ఉభయులూ అంగీకరించారు. విబంధవిధానాన్ని అనుసరించేందుకు భారతదేశ కృతనిశ్చయాన్ని విదేశాంగమంత్రి పునరుద్ఘాటించారు.

సర్దార్ స్వరణ్ సింగ్ మూడురోజులపాటు ఇక్కడ శ్రీమతి సిరిమావోతో జరిపిన సమాలోచనల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాలు పేర్కొనబడినవి.

సమాలోచనలు అసాంతం స్నేహపూర్వాతావరణంలో సాగినవని కూడా ఈ ప్రకటనలో తెల్పబడింది.

ప్రాంతీయస్థాయిలో ఉభయదేశాల మధ్య మరింత సన్నిహిత ఆర్థికసహకారం అవసరమని ఈ విషయం అధికారస్థాయిలో మరింత పరిశీలించబడవలెనని ఉభయులూ అంగీకరించబడింది.

కైరోలో జరుగనున్న విబంధదేశాల మహాసభలో చర్చకువచ్చే వివిధసమస్యలవిషయంలో ఉభయదేశాలు సంపూర్ణ ఏకాభిప్రాయం కలిగివున్నాయనికూడా ఇందులో పేర్కొన్నారు.

భారతదేశంలోని విద్యా, వైజ్ఞానిక, సాంకేతిక, పరిశోధనాసంస్థలలో శ్రీలంక విద్యార్థులకు అవకాశమివ్వగలమనీ, శ్రీలంకలోని ఇటువంటి సంస్థలలో గల సదుపాయాలవల్ల ప్రయోజనపడగలని కూడా భారతదేశ అభిమతమనీ విదేశాంగమంత్రి తెలియచేశారు. ప్రధాని ఈ సూచనను హర్షించారు.

చైనా భారతదేశాల తగాదా విషయంలో ఉభయదేశాల ప్రధానులమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను సమీక్షించటం జరిగింది.

శ్రీలంకలోని భారతీయసంతతి సమస్యపై ఉభయదేశాల ప్రధానులమధ్య జరుగనున్నసంప్రతింపులను విదేశాంగమంత్రి ప్రస్తావించి, ఉభయులూ అంగీకారయోగ్యంగావుండే విధంగా న్యాయమూ, గౌరవకరమూ అయిన పరిష్కారం కుదరగలదనే ఆశాభావాన్ని వెల్లడించారు. తాముకూడా హృదయపూర్వకంగా అదే కోరుతున్నట్లు ప్రధాని అన్నారు. అని ఈప్రకటనలో వుంది.

సర్దార్ స్వరణ్‌సింగ్ వెంట ఈ దిగువవారు సంప్రతింపులలో పాల్గొన్నారు, కామన్వెల్త్ కార్యదర్శి పి. ఎన్. ఝా, విదేశాంగ వ్యవహారశాఖకుచెందిన శ్రీ ఎన్. పి. అలెగ్జాండర్ కొలంబోలో భారత హైకమీషనరు బి. కె. కపూర్.

శ్రీమతి సిరిమావోతోపాటు ఈదిగువవారు పాల్గొన్నారు. ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి ఫిలిప్ గుణవర్ధన బండారనాయకే. రక్షణ విదేశాంగవ్యవహారాలశాఖ కార్యదర్శి ఎన్. క్యు. డబాయ్, ఢిల్లీలోని శ్రీలంక హైకమీషనరు హెచ్. ఎన్. అమరసింగే, విదేశీవ్యవహారాల డైరెక్టర్ జనరల్ బి. ఎస్. పీస్ విదేశీ సంబంధాల సలహాదారు హెచ్. ఎ. పి. జయసూరియ, ప్రధానికార్యదర్శి ఆర్. బి. వీరకూన్.

భారతీయ సంతతి సమస్య

శ్రీలంకలోని భారతీయ సంతతి విషయంలో అనిశ్చితపరిస్థితిని తొలగించేటందుకుగాను విశాలదృష్టి ఎహించి ఆ సమస్య పరిష్కారానికి తోడ్పడాలని భారతదేశం కోరుతున్నట్లు సర్దార్ స్వరణ్‌సింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

ఈ విషయంలో భారతదేశం కేవలం న్యాయసంబంధమైన లేదా, లాంఛనప్రాయమైన దృక్పథం అవలంబించ నవసరంలేదనీ, జాతీయపరులూ, ఈ దేశపుపౌరులూ అన్న దృష్టితోకాక, ఇది కొన్ని లక్షల జనానికి సంబంధించిన మానవసమస్య అనేదృష్టిలో చూడాలని ఆయన అన్నారు.

చైనా సేనానికి రష్యాలో ఆశ్రయం

మాస్కో, సెప్టెంబరు 13: చైనా సైన్యానికి సంబంధించిన ఒక మేజర్ జనరల్ రష్యా ఆశ్రయాన్ని అర్థించారు. చైనాలో అల్ప సంఖ్యాకుల బాధలు చెప్పనలవికాకుండా వున్నాయని ఆయన 'ఇజ్వెస్టియా'లో ఒకవ్యాసం వ్రాశారు.

ఈయన ఉయిఘర్ జాతివాడు. పేరు జాంగ్ రెన్ పెన్. సోవియట్ సరిహద్దులు దాటి సోవియట్ కాజకీస్తాన్ రాజధాని ఆల్మా ఆటా చేరుకున్నారు.

'ఇజ్వెస్టియా' పత్రికలో వ్రాసిన వ్యాసంలో ఈయన చైనాలో ఇటీవల ఒక ప్రాంతంలో పార్టీ కార్యాలయం దగ్గరచేరిన 300 మంది జనంపై అధికారులు మరణపాకులు ప్రయోగించారని, ఈ కాల్పులలో చాలామంది మరణించారని ఈయన పేర్కొన్నారు.

జంటనగరాలలో నిరుద్యోగ నిర్మూలన

శాశ్వత సలహాసంఘం ఏర్పాటుకు నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13: జంటనగరాలలో నిరుద్యోగ నివారణకు వివిధసంస్థలు గానించిన కృషినిగురించి ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి నిన్న శ్రీ వి. బి. రాజు, శ్రీమతి రోడామిస్త్రీ, శ్రీ టి. అంజయ్య, ప్రభృతులతో వివరంగా చర్చించారు. మేయరు శ్రీ శామారావు కూడా పాల్గొన్నారు.

జంటనగరాలలో సరిశ్రమలు నెలకొల్పి నిర్వహించే నిమిత్తం కొన్నిసంస్థలకు ప్రభుత్వము గ్రాంటులిస్తున్న విషయం దృష్ట్యా ఈ నిరుద్యోగ సమస్యగురించి చర్చించడానికి మంత్రి అధికారుల, పురప్రముఖుల సమావేశం ఏర్పాటు చేశారు. విశాల హైదరాబాదులో నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం తమ వార్షిక బడ్జెట్‌లో రు. 10 లక్షలు కేటాయించింది. దానిని వివిధ సంస్థలద్వారా ఖర్చు చేయిస్తున్నది.

పథకాలు సరిశీలించి, బుణాలు వగైరా మంజూరు చేయడానికి పరిశ్రమలమంత్రి అధ్యక్షులుగా ఒక శాశ్వత సలహాసంఘాన్నివేయాలని నిన్న జరిగిన ఈ సమావేశంలో తీర్మానించారు. పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు ఒకరు ఈ పనిమీదనూ ఆ సంఘానికి సహాయపడుతారు.

అఖిలభారత అవినీతి నిరోధకమహాసభ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: అఖిలభారత అవినీతి నిరోధకమహాసభ ఈనెల 19, 20తేదీలలో ఇక్కడ జరుగుతుంది.

కార్వేల్ విమాన సర్వీసులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఇవ్వాళ్ల ఉదయం 10 గంటలనుంచి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్వేలేపన్ తాలూకు కార్వేల్ విమానసర్వీసులు యథాపూర్వకంగా ప్రారంభమైనాయి.

విబంధ మహాసభ

ఆహ్వానానికి 56 రాజ్యాల సమ్మతి

కైరో, సెప్టెంబరు 14: అక్టోబరు 5 నుంచి ఇప్పట ప్రారంభం కానున్న విబంధ రాజ్యాధినేతల మహాసభకు హాజరుకావడానికి ఇంచుమించు 56 రాజ్యాలు ఆమోదించినట్లు తెలుస్తున్నది.

ఈ రాజ్యాలలో 46 రాజ్యాలు పూర్తి ప్రాతినిధ్యం కల్గినటువంటివి. 10 రాజ్యాలు పరిశీలకు పోదాల రావడానికి ఆమోదించాయి.

ఇంకా కొన్నిదేశాలు కూడా ఈ ఆహ్వానాన్ని ఆమోదించవచ్చునని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా ఈ మహాసభ వ్యవహారాలను గూర్చి భారత విదేశాంగశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ దయాల్ నిన్న అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రితో చర్చలు జరిపారు. ఇవి చాలా ముఖ్యమైన చర్చలని పరిశీలకులు అంటున్నారు.

ఇటువంటి సమాలోచనలనే శ్రీ దయాల్ అల్జీరియా ప్రభుత్వ నాయకులతోను, యుగోస్లావియా నాయకులతోను జరపగలడని తెలుస్తున్నది శ్రీ దయాల్ ఇక్కడినుండి మంగళవారంనాడు అల్జీయర్స్‌కు బయలుదేరి పోతున్నారు.

ఇదేసభకు సంబంధించిన వ్యవహారాలపై ప్రధానమంత్రి శాస్త్రిదూత శ్రీ ఆజిం హుస్సేన్ ఇథియోపియారాజ శ్రీ హెయిలీ సెలాసీతో అడిస్ అబాబాలో 12వ తేదీనాడు చర్చలు జరిపారు. శ్రీ హెయిలీ సెలాసీతో తమ మంతనాలు సంతృప్తికరంగా జరిగినట్లు శ్రీ హుస్సేన్ ఆ అనంతరం పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

ఇప్పుడు ఇక ఈయన టాంకానికా జాంజిబార్ అధ్యక్షుడు శ్రీ నైరేరితో మంతనాలకుగాను బయలుదేరి వెళ్లారు. అక్కడినుంచి ఆయన కెన్యాకు పోతారు. శ్రీ కెన్యాట్టాతో మంతనాలు జరుపుతారు.

లఢక్‌లో సైనిక చౌకీల ఉపసంహారం

చౌకు ఉత్తరం వ్రాయాలని సిరిమావో ఆలోచన

కొలంబో, సెప్టెంబరు 13: లఢక్‌లో సైనిక చౌకీల ఉపసంహారం వ్యవహారాన్ని గురించి సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే, భారతవిదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో జరిపివున్న మంతనాలదృష్ట్యా ఈవారాంతంలోగా చైనాప్రధాని శ్రీ చౌఎన్ లేకు ఒక ఉత్తరం వ్రాయగలరని తెలియవస్తున్నది.

కొంతకాలంక్రిందట సింహళ ప్రధానికి చైనా ఆ చౌకీలను ఉపసంహరించగలనని వాగ్దానంచేసివున్నదని, ఇప్పుడు సిరిమావో ఆ వాగ్దానాన్ని చైనా పాటిస్తుందో, పాటించదో ఖచ్చితంగా పెకింగ్‌ను అడిగి తెలుసుకోవాలని అనుకుంటున్నారని అభిజ్ఞులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఆమె శ్రీ స్వరణ్‌సింగ్‌కుగూడా చెప్పారని అంటున్నారు.

చైనానుండి ఇందుకు సంబంధించిన వాగ్దానాన్ని ఆమె లిఖితపూర్వకంగా సంపాయించాలని ఆలోచనచేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇండోనీసియాపై ప్రతీకార చర్యకు బ్రిటన్ ఆలోచన

మలేషియా సమస్యపై యుద్ధం ప్రారంభం కాగలదని భయం

కౌలాలంపూర్ సెప్టెం 14: మలేషియాలో గెరిల్లాలను దింపిసందుకుగాను ఇండోనీషియాపై ప్రతీకార చర్యలకు తాను దిగేది లేదని మలేషియా అంటున్నా, ఈ రెండు రాజ్యాల మధ్యను తగాదా బహిరంగయుద్ధంగా ప్రజ్వలితంకాగల సూచనలు కన్పిస్తున్నాయని పరిశీలకులు అంటున్నారు.

అమెరికా పత్రికలలో పడుతున్న వార్తలను బట్టేగాక, బ్రిటిష్ పత్రికలు వ్రాసున్నదాన్నిబట్టికూడా ఇండోనీషియా పై సైనికస్థావరాలపై సరాసరి దెబ్బతీయడానికి బ్రిటన్ ఈ సందర్భంగా ఆలోచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

మలేషియా రక్షణమంత్రి టున్ అబ్దుల్ రజాక్ మొన్న బ్రిటిష్ హైకమిషనర్‌ను పిలిచి ఈ సమస్యలను గురించి అయిదుగంటలపాటు చర్చించారు.

ఇండోనీషియా గనుక తన దూకుడుచర్యలను ఇతోధికంగా కొనసాగించే పక్షంలో ఆదేశంపై ప్రతీకారచర్యలకు పూనుకోగల హక్కు, అత్మరక్షణ చేసుకునేహక్కు మలేషియాకు వున్నదని సింగపూర్ ప్రధాని శ్రీ లీకువాన్‌యూ నిన్న ఇప్పట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

బ్రిటన్‌లో రెండువారాలు గడిపి ఆయన నిన్న సాయంత్రమే ఇప్పటకు వచ్చారు.

సుదర్శన్ ప్రయత్నాలు

ఇది ఇట్లావుండగా ఇండోనీషియాలో డా. సుదర్శన్ కొన్ని ప్రాంతాలలో అత్యవసర పరిస్థితి నిర్వహించట్లు ప్రకటించాలని యోచన చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఇప్పుడు పరిస్థితి చాలా తీవ్రంగా వున్నదని ఇండోనీషియా విదేశాంగమంత్రి శ్రీ సుబాండ్రియో అన్నారు.

అంతకుముందు "మలేషియా నాశనం" కోసం ఏర్పాటు చేయబడిన వాలంటీర్ బలాన్ని అప్రమత్తంగా వుండవలసిందని హెచ్చరించడం జరిగింది.

తూర్పు జర్మనీ ఆర్థిక వ్యవస్థ

శ్రీ చంద్రకాంత్ కాకోడ్కర్

ప్రాచ్యపశ్చిమ దేశాల ప్రచ్ఛన్న యుద్ధ ప్రచారం అనేక అపోహలు, అపార్థాలకు దారి తీస్తున్నప్పటికీ తూర్పు ఐరోపా రాజ్యాలు పూర్తిగా సోవియెట్ రష్యాపై ఆధారపడటానికి ప్రయత్నించకుండా తమ జాతీయ ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసుకోవటానికి, విస్తరించుకోవటానికి తమకున్న సహజ సంపదలను, మానవ శక్తిని అత్యంత లాభసాటిగా ఉపయోగించుకునే మార్గంలో తీవ్ర కృషి సల్పుతున్నాయి.

ఈ దేశాలు కేవలం మాస్కో చుట్టూ తిరిగే ఉపగ్రహాలు కావని ఇప్పుడు అనేక మంది అంగీకరిస్తున్నారు. సామ్యవాద ఆర్థిక వ్యవస్థలోని ప్రాథమిక లక్షణం వల్ల, వ్యాపారం, ఇతర ఇచ్చి పుచ్చుకునే అంతర్జాతీయ సదుపాయాలను అమెరికా నాయకత్వం వహిస్తున్న పెట్టుబడి దారీ దేశాలు తమకు నిరాకరిస్తున్న కారణంగా ఈ దేశాలు తప్పని సరిగా సహకారానికి, సహాయానికి స్వేతర రష్యా వంక చూడవలసి వస్తున్నది.

తూర్పు జర్మనీలో దేశసాధన సంపత్తిని సాధ్యమైనంత ఎక్కువగా సద్వినియోగం చేసుకునే పద్ధతి చురుకుగా అమలు చేయబడుతున్నది. ఈ దేశం పారిశ్రామిక రంగంలో ఉన్నత సాంకేతిక విధానాలు ఉపయోగింపబడుతున్నాయి. ఈ పరిజ్ఞానం ఆధునిక జర్మన్ జాతి ప్రత్యేక లక్షణం. అయితే తూర్పు జర్మనీలో ముడిపదార్థాలు కొరవడి ఉన్నాయి. ఈ కొరత, ఇతర ఇబ్బందులు ఉన్నప్పటికీ సాంకేతిక సామర్థ్యాన్ని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పటిష్టం చేసే ఉద్దేశంతో, లభ్యమయ్యే సాధన సంపత్తి నంతటినీ, ఉన్న స్థితి గతులను గరిష్ట ప్రమాణంలో వినియోగించుకోవటానికి జాతీయ పారిశ్రామిక విధానాన్ని పునర్వ్యవస్థీకరించారు.

తూర్పు జర్మనీ కొత్త విధానం ప్రకారం ముడి పదార్థాలు దొరికే ప్రాంతం సమీపంలో ఆ వస్తువులను తుద్ది చేసే పరిశ్రమలు నెలకొల్ప బడుతున్నాయి. ఈ దేశం మెకానికల్ ఇంజనీరింగులో విశేషంగా పురోగమించింది. ప్రపంచ మార్కెట్‌లో అమ్మబడుతున్న వస్తువులలో 8 శాతం తూర్పు జర్మనీవే. ఉత్పత్తి చెల్లా చెదురుగా ఉంటే ఆధునిక పద్ధతులను ప్రవేశ పెట్టడానికి వీలుగా ఉండదు. అందువల్ల ఇట్టి పరిస్థితిని నిరోధించటానికి తూర్పు జర్మనీ పారిశ్రామిక విధానం ఉద్దేశిస్తున్నది.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగును అభివృద్ధి పరచటానికి, యంత్ర పరికరాల ఉత్పత్తిని రసాయనిక పరిశ్రమకు అవసరమైన వస్తువులు, పరికరాల ఉత్పత్తిని పెంచటానికి తూర్పు జర్మనీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. ఇందులో ఈ దేశానికి రష్యా, పోలెండుల సహకారం లభిస్తున్నది.

తూర్పు జర్మనీలో ముడివస్తువుల కొరత ఉన్నప్పటికీ ఆ లోపాన్ని కప్పి పుచ్చటానికి అక్కడ ఉన్నత శిక్షణ పొందిన వారు, అనుభవజ్ఞులు అయిన సాంకేతికులు, శాస్త్రజ్ఞులు విశేషంగా ఉన్నారు. అందువల్ల ఉన్న వస్తువులను పొదుపుగా వాడుకుని నాణ్యతగలైన వస్తువులను తయారు చేయటం సాధ్య మవుతున్నది. రేడియో ఇంజనీరింగు, లోహ, రసాయనిక, ప్లాస్టిక్ పరిశ్రమలకు ఇట్టి వైఖరి వర్తిస్తుంది. శాస్త్ర పరిశోధనా ఫలితాలను సత్వరం ఉత్పత్తిని పెంచటానికి వినియోగించాల్సి ఉన్నదని గుర్తించారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి ఉత్పత్తిని విశేషంగా పెంచుతున్న తూర్పు జర్మనీ లాభదాయకమైన పోటీతులను చేయ గల్గుతున్నది.

తూర్పు జర్మనీ ప్రత్యేకత సంపాదించిన వాటిలో రసాయనిక శాస్త్రం రెండవది. ఇప్పుడక్కడ రెండు రసాయనిక ప్రాజెక్టులు నిర్మింప బడుతున్నాయి. ఇందులో ఒకటి ఏటా 80,000 టన్నుల 'ఎథిలీన్'ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాజెక్టు వల్ల ఏటా 3 కోట్ల మార్కుల నుండి 4 కోట్ల మార్కుల వరకు నికర లాభం ఉంటుందనుకుంటున్నారు. ప్లాస్టిక్ పరిశ్రమాభివృద్ధి కూడా ముఖ్యమైనదే. తూర్పు జర్మనీ తయారు చేసే ప్లాస్టిక్ సామగ్రి ఎలక్ట్రికల్ ఇంజనీరింగు సామాన్లు, టెలిఫోనులు ముట్టగు వాటి ఉత్పత్తికి సరిపోతుంది.

బడుగు దేశాలు, అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు తమ జాతీయ పరిశ్రమ స్థాపన కార్యక్రమానికి అత్యవసరమైన కర్మాగారం, పరికరాలను, మధ్యావసర వస్తువులు, యంత్ర పరికరాలను కొనుక్కోవలసి ఉంటుంది. ఇట్టి కార్యక్రమం తూర్పు జర్మనీ ఈ దేశాలతో పాటు ప్రపంచ రాజ్యాలన్నిటితో వ్యాపారాన్ని విస్తరించుకోవటానికి చక్కని అవకాశాలను ఇస్తుందనుకుంటున్నారు.

(ఐ. పి. ఐ.)

ఇటీవల భారత్, తూర్పు జర్మనీ ప్రభుత్వాలు ఒక వ్యాపార ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి. భారత దేశానికి నౌకలు నిర్మించి పెడతానని తూర్పు జర్మనీ ప్రతిపాదన చేసింది. ఈ అంశాల దృష్ట్యా ఈ వ్యాసం ప్రత్యేక లక్షణి కల్గిస్తుంది—సం.

"పురపాలక సంఘాలు కొత్తగా పన్నులువేయ నవసరంలేదు"

—శ్రీ అనంతరామన్

(స్వకీయ విలేఖరి) తిరుపతి, సెప్టెంబరు 14:

"మున్సిపాలిటీలలో ప్రస్తుతమున్న పన్నులే ఉట్టి నందుకున్నాయి. ఇక కొత్తగా పన్నులువేయ నవసరంలేదు. అయితే సరిగా వసూలుకాని కేసులు, సరిగా అంచనా వేయబడని కేసులను సక్రమంగా పరిష్కరించాలి" అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్ గత శుక్రవారం ఇక్కడ జరిగిన రాయలసీమ ప్రాంతపు మున్సిపల్ కమిషనర్ల సభకు ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

వేంకటేశ్వర యూనివర్సిటీ హాలులో జరిగిన యీ సభలో మాట్లాడుతూ ఆయన యింకా ఇలా అన్నారు: "పట్టణాలకు విపరీతంగా ఎగబాకుతున్న ప్రజలను అరికట్టకపోతే సమస్యలు క్లిష్టంగా పరిణమిస్తాయి. ప్రజలలోని యీ దృష్టిని నిరుత్సాహపరచాలి. జనాభా పెరుగుదలను, ముఖ్యంగా పట్టణాలలో అదుపులో పెట్టడానికి పురపాలక సంఘాలు తగు బాధ్యత వహించి, అందుకు కృషి చేయాలి.

తిరుపతి మున్సిపాలిటీలో తిరుపతి – తిరుమల దేవస్థానంవారు సహకరించి, పట్టణాభివృద్ధికి, పారిశుధ్యానికి తోడ్పడుచువల్ల దేవస్థానం ఆదాయం పెరుగుతుంది. పట్టణాలలో పారిశుధ్యం, ఆరోగ్యం, ఆపిధంగా ఖర్చుతగ్గుతుంది. ఇంకా ఎక్కువగా భక్తులు రావడం జరుగుతుంది.

అభివృద్ధి పథకాలకు రు 60 కోట్లు

రాష్ట్ర ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ పి. నరసింహము మాట్లాడుతూ యిలా అన్నారు: "హైదరాబాద్ నగరంలో కలిపి మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మున్సిపాలిటీలకు రు 45 కోట్లు కేటాయించడమైనది. మున్సిపాలిటీలు తమ వాటాగా చెల్లించవలసినది రు 15 కోట్లు. మొత్తంగా రు 60 కోట్లు 4వ ప్రణాళికా కాలంలో ఏడాదికి రు 12 కోట్ల చొప్పున వివిధ పురపాలక సంఘాలలో అభివృద్ధి పథకాల క్రింద ఖర్చు పెట్టబడుతుంది. పురపాలక సంఘాలు కోరుతున్న ఈతకోలలులు, స్టేడియములు అంత అవసరమైన సమస్యలు కావు. మంచినీరు, మంచిరోడ్లు, పారిశుధ్యం విషయాలపై ముందు దృష్టిని కేంద్రీకరించాలి."

తిరుపతి మున్సిపల్ ఛైర్మన్ విజ్ఞప్తి

తిరుపతి మునిసిపల్ ఛైర్మను శ్రీ పి.యస్. గురువారెడ్డి స్వాగతంచెబుతూ "కనీసం 4వ ప్రణాళికలోనైనా తిరుపతిపట్టణ సమస్యల పట్ల ప్రభుత్వం శ్రద్ధచూపడం ము

"అమీనాబీని నేరస్థురాలిగా పరిగణించే వీలు లేదు"

సుప్రీంకోర్టు తీర్పును పేర్కొంటూ ప్రాసిక్యూషన్ వాదం: రెండు కేసుల విచారణ హార్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బందరు, సెప్టెంబర్ 12: కృష్ణా జంక గృహదహనాల మొదటి రెండు కేసుల విచారణ స్పెషల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో నేటితో పూర్తి అయింది. కేసుల నివారణ ప్రారంభమై నేటికి 14 రోజులు అయింది.

ఈరోజు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. వి. రాఘవయ్య తమ వాదనలో యి లా పేర్కొన్నారు: "గతంలో ప్రివీకౌన్సిల్ కొన్ని తీర్పులు ఇచ్చినా, అవి మన సుప్రీంకోర్టు తీర్పులకు మించి తీసుకొనే వీలులేదు, ఒక విషయంలో సుప్రీంకోర్టు తాజాతీర్పులో ప్రివీకౌన్సిల్ పాతతీర్పులు రద్దుపోరాయి. దేశంలోని కోర్టులన్నీ సుప్రీంకోర్టు తీర్పునే అనుసరించాలి."

ఒక ఖూనీ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును న్యాయవాది చదివి వినిపిస్తూ ఆ ఖూనీ జరిగినప్పుడు ఒక చాకిలికుర్రవాడు తగ్గరలో వేపవున్నా, అతనికాళ్ళానీలో ఏపత్రా లేదనీ, అతడు సాక్షిపోతాడుగాని ముద్దాయి గాడని చెప్పారనీ పేర్కొన్నారు. దీని ఆధారంగానే ఈ కేసులో అమీనాబీ ఇచ్చిన సాక్ష్యాన్ని పరిశీలించవలసిందనీ, దీని ప్రకారం అమె ముద్దాయి కాకుండో, సాక్షి కాకుండో నిర్ణయించవలసినదనీ ఆయన న్యాయాధికికి విజ్ఞప్తిచేశారు. గృహదహనాల కేసుకు సంబంధించి ఇదివరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పునుకూడా ఆయన పేర్కొన్నారు. నేరం జరిగినప్పుడు చూసిన వ్యక్తి నేరస్థుడుగా పరిగణించకపోవడంపై సెషన్స్ న్యాయమూర్తి గ్వాలియర్ హైకోర్టు తీర్పులనుకూడా ఆయన ప్రవేశించారు.

ఇంకా తన వాదనలో ఆయన ఇలా పేర్కొన్నారు: "అమీనాబీ తన సాక్ష్యంలో చెప్పిన అనినిజట్టి, ఆమెకు మొదటి ముద్దాయి వెంకటరత్నంతోను, అతని పార్టీతోను పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. అట్లు లేనిచోటుకు ముద్దాయిలు తన ఇంటికి వస్తున్నారని కూడా చెప్పింది. తన పార్టీలో చేరినవారి యిళ్లు తగలెడతానని అయితా రాములు బహిరంగంగానే జూన్ 8 న అన్నమాటలను అమీనాబీ, ఇతరులు విన్నారు. ఆయన ఇలా ప్రకటనచేశాక యిళ్లు తగలబడతాయన్న పుకార్లు కృష్ణాలంకలో బాగా వ్యాపించింది. 9-6-64 న ముద్దాయిలు ఆమె యింటికి వచ్చి తమ యిళ్ళకు తాము నిప్పుముట్టించే విషయం మాట్లాడుకుని, సుబ్బారావుకు కలిగిన 'నష్టానికి' పరిహారం యివ్వడానికి వెంకటరత్నం ఒప్పుకోవడం గురించి అమీనాబీ చెప్పింది. 10 వ తేదీన తన యింటికి నిప్పు పెట్టడానికి సుబ్బారావును పంపులానని వెంకటరత్నం చెప్పాడని ఆమె వెల్లడించింది. ఈ రెండు కుట్రలూ ఆమె ఎదుటనే జరిగాయి.

మొదటి కుట్రలో ఆమె ఏమీ మాట్లాడలేదు. ఆమె నిని ఊరుకుంది. కాని రెండవ కుట్ర తన యింటికి సంబంధించినది కావడంతో ఆమె మాట్లాడింది. అనరిచేయడానికి తన వ్యతిరేకతను వెల్లడించింది. అందువల్ల ఆమె ఇళ్లు తగలబెట్టాలన్నభావంతో వ్యవహరించలేదని స్పష్టంఅవుతోంది. తన యింటికి నిప్పుఅంటించడానికి పని చేసినా ఆమె అంగీకరించలేదు. ఇలా మాట్లాడడం ముద్దాయి అభియోగం నిరవేరడానికి తోడ్పడుతుంది.

ఆమె ఈవిషయం మరెవరితోనూ చెప్పకపోవడం అమెకు ఆ పార్టీతోను, మొదటి ముద్దాయి అంటే భయమూ కారణంతప్ప వేరుగాదు.

10 వ తేదీన ఆమె సామానులు బయట పెడుతున్నప్పుడు ఆమె ప్రక్కయిళ్ళవారు ఎందుకని అడిగినప్పుడు కృష్ణాలంకలో యిళ్ళుతగలబడతాయని ముద్దాయి వెంకటరత్నం చెప్పాడని అంది. ఆమె అసత్యం చెప్పిన దని డిఫెన్స్ అనేమాటలో నిజంలేదు. ఆమె కొంత సత్యాన్ని మరుగుపరిచినదేకాని కొంత బయటపెట్టింది. దీనికి కారణం వెంకటరత్నం అనేటలో మకుటంలేని పార్టీ నాయకుడు. పైగా ఆమె చెప్పినదానిలో అవాస్తవం ఏమీలేదు.

వెంకటరత్నంకృష్ణాలంకలో బలమైనవ్యక్తి కావడంవల్లనే తనను అతడు గుంటూరు వెళ్లమన్నా పని చేసింది. తాసన్న మాటలు ఎరిలోనూ అనవద్దని అతడు చెప్పడమే వాలు ఆమె భయానికి ఏమంటే ముద్దాయి ఆ ప్రాంతంలో చాలా పలుకుబడిగల వ్యక్తి.

తన ఇళ్లు తగలబెట్టడం విషయంలో ఆమె ఈ కోర్టులోను, పి ఐ డి ఇన్స్పెక్టరుతను విశ్వాసంగా చెప్పినదన్న వాదం ఉంది. ఆమె తన సాక్ష్యాన్ని తెలుగులో చెప్పగా, ఉద్యోగి దీనిని ఇంగ్లీషులోనికి తర్జుమాచేసినవుడు ఆ రెంటికీ కొంత తేడాఉండే అవకాశం ఉంది. కొన్నిసందర్భాలలో భిన్నంగాఉండవచ్చు. ఇటువంటి విషయంలో సుప్రీంకోర్టు తీర్పుకూడ ఒకటి ఉంది.

"మీరు ఏమయినా చేసికొండి, నేనుమాత్రం తగులబెట్టనను" అన్నదానికి 'ఏ లో ఏంరైనా అనుని చేయుండి, నేనుమాత్రం చెయను' అన్నదానికి తేడాఉన్నదని డిఫెన్స్ న్యాయవాది ప్రతిత్పాదించారు దీనిని చాలా ముఖ్యమైన విషయంగా భావించి దానిపై దాదనలేయడం సరికాదు.

"తనయిళ్లు తగులబెట్టే కార్యక్రమంలో ఆమె పాల్గొనకపోయినా, ముద్దాయిలు చెప్పిన విషయాలు బయటపెడితే తనను కూడా ముద్దాయిగానే పోలీసులు భావిస్తారన్న భయం ఆమెకు ఉంది. అందువల్లనే ఆమె ఆ విషయాలు తెలియజేయలేదు. ఆమె సాక్ష్యాన్ని నమోదు చేసిన లేదా సాక్ష్యంలన్న వేరే ఆధారం లేదు.

ఆమె చెప్పిన దానిపట్టి ఆమెకూడ ముద్దాయేనని డిఫెన్స్ వకీలు వాదించారు. కాని ఆ విధంగా వాదించడానికికూడ ఆధారం నేరే ఏమీలేదని నా వాదన. కుట్రను గురించి ఆమె పోలీసులకు తెలియజేసి ఉండవలసిందే. అది ఆమె బాధ్యత అన్నమాట వాస్తవమే. అలా చెప్పకపోవడానికి సమంజసమైన కారణం ఉంది. ఇందుకు ఆమె చెప్పిన కారణాలను పరిశీలించాలి. ఆమె బీద మహిళ. ఆట్లచేసి అమ్ముకుని, జీవనం గడుపుతోంది. అలాంటి బలహీన స్త్రీ బలవంతుడు, పలుకుబడిగల వాడు అయిన ముద్దాయితో విభేదం పెట్టుకుంటే తన ప్రాణానికే ముప్పు వాటిల్లుతుందని ఆమె భయపడింది. దానిలో తప్పు ఏమీలేదు. ఆమె ఎంతభయపడిందంటే ఈ విషయాన్నీ తన భర్తతో అయినా చెప్పలేకపోయింది. పోలీసులకు సమాచారాన్ని తెలియజేయకపోవడానికిది సమంజసమైన కారణమే. అలాంటప్పుడు ఆమె చట్టాన్ని అతిక్రమించలేదు.

"ఆమెకూడ ఆబెటర్ (కుమ్మక్కుదారు)అని డిఫెన్స్వారివాదం. ఆమె తనతో ముద్దాయిలు చెప్పిన విషయాలను పోలీసులకు చెప్పక పోవడం చట్టానికి వ్యతిరేకమేకాని అందుకు తగిన కారణం ఉన్నప్పుడు అది చట్టబద్ధమే అవుతుంది. కాబట్టి ఆమె ఆబెటర్ కాదు: ఆమె తనకుతానుగా దాచిన విషయం ఏదీలేదు. ఆమెకు అసలు ఈ విషయం చెప్పడానికి స్వాతంత్ర్యం లేదు. ముద్దాయి అంటే భయం. ఆమె స్వయంగా యిష్టంతో కుట్రలో భాగస్వామి కాలేదు. ఆమె యిష్టానికి వ్యతిరేకంగా వేభాగస్వామిలయింది. అయితే రాములు మున్నగు వారిపై కేసులు పెట్టించడం తనకిష్టంకాదని ఆమె తెలిపింది. గృహదహనాలతో ఆమెకు ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని సంబంధం లేదు. ఈ విధంగా ఆమె నేరస్థురాలుకాదని స్పష్టంఅవుతోంది.

జూన్ 10 వ తేదీ తెల్లవారగట్ల 4-30 ప్రాంతంలో ముద్దాయిలు ముగ్గురూ అమీనాబీ యింటికి రెండు మూడు గజాల దూరములో ఉండగా చూసినట్లు సాక్షులు పాట్నూరి వెంకటరత్నం, కనక సీతారామయ్య మున్నగు వారు చెప్పారు. వారు కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకమయిన కాంగ్రెస్పార్టీకి చెందినా, అంతమాత్రాన సాక్షులు, ముద్దాయిలు శత్రువులని భావించే వీలులేదు. సాక్షులు అంతా ఆ ప్రాంతంలో పెద్దమనుషులే డిఫెన్స్ తరపున చెప్పిన సాక్షులందరినీ ప్రాసిక్యూషన్ నారికి వ్యతిరేకులని భావించాం అదేవిధంగా యిక్కడా పరిగణించాలి. ముద్దాయిలలో సాక్షులకు ప్రత్యేక వైరం ఏమీలేదు. చట్టం ప్రకారం ముద్దాయిపై ఏదీలేనప్పుడు, సాక్షులు అబద్ధం చెప్పుతున్నారని వాదించడం సరికాదు. ప్రాసిక్యూషన్ సాక్షులకు వ్యతిరేకంగా ముద్దాయిలు గాని, డిఫెన్స్సాక్షులుగాని ఏమీచెప్పలేదు. ప్రాసిక్యూషన్ సాక్షి ఫలానావారు ఫలానారీతిని చెప్పారని స్పష్టంచేస్తూ ముద్దాయిలను అరవై ప్రశ్నలు అడిగి, అన్ని వివరాలూ తెలిసికొన్నారు. ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పిన సంగతులను ముద్దాయిలు కొన్నిటిని ఖండించారే కాని సాక్షులనుగురించి వ్యతిరేకంగా రాదేమీ చెప్పలేదు. అందువల్ల ప్రాసిక్యూషన్ సాక్షులు తాము ముద్దాయిలను అమీనాబీ యింటికి 2-3 గజాల దూరంలో చూసినట్లు చెప్పాడు. తనయింటికి 10 వ తేదీ తెల్లవారగట్ల ముద్దాయిలు వచ్చారని అమీనాబీ చెప్పినదానికీ, కనక సీతారామయ్య మున్నగువారు చెప్పినదానికీ సరిపోయింది.

10 వ తేదీ ఉదయం 10 గంటలకు సుబ్బారావు అమీనాబీ యింట్లోనుంచి బయటికి రావడం మానాని,అతను బయటికి రావడంతోనే అమెయిల్లు అంటుకొనడంకూడ మానాసని సాక్షి లక్ష్మీపతిశాస్త్రి చెప్పాడు. దీనిని తగిన ఆధారంగా తీసికొనే అవకాశంఉంది. ముగ్గురు ముద్దాయిలూ అమె యింటివద్ద ఉండగా మానాసని పబ్లిస్ప్రాక్టరు చెప్పాడు. ఇంతకన్నా నిదర్శనం ఏమికావాలి? ఇనస్పెక్టరు రాయన్న ప్రాసిక్యూషన్ వారితరపునాదన్న భావంతో మాత్రమే ఆయన చెప్పినదానిని మాసే వీలులేదు. ఆయన వేరాన్ని పరిశోధించడం ఉద్యోగి మాత్రమేకాదు, ముఖ్య మైన సాక్షికూడ.

సాక్షులంతా తాము ప్రత్యక్షంగా చూసిన విషయాలను చెప్పలేదు. ఆ ఘటనలకు దారితీసిన విషయాలను వారు చెప్పారు. కోర్టువారు తమ కుశాగ్రబుద్ధితోసాక్ష్యాన్నిన్యాయశాస్త్రాన్ని బోడించి పరిశీలించి, ముద్దాయిలు నిందితులో, కాదో నిర్ణయించవలసిఉంది సాక్ష్యాలను వేటువేరుగా కాక, అన్ని సాక్ష్యాలను కలిపి పరిశీలించిచూస్తే, ముద్దాయిలు కుట్రపన్నారని బుజువౌతోంది. ముద్దాయి సుబ్బారావు అన యింటికాక అదాయింటికి నిప్పుముట్టించాడు. అందువేతఅతను ఖచ్చితంగా కానాలని ఇంటని తగులబెట్టిన నేరంచేశాడు."

ప్రాసిక్యూషన్ సాక్ష్యాలలో డిఫెన్స్వారు చూపిన విరుద్ధాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరిస్తూ, అవేమీ అంత పెద్ద విషయాలు కావన్నారు.

డిఫెన్స్వారు తమ సాక్ష్యాలను ప్రాసిక్యూషన్ న్యాయవాదిఖండిస్తూ, ఆ సాక్ష్యాలు అధారంగా తీసికొనే వీలులేదన్నారు ఆ సాక్ష్యాలు చెప్పినవిషయంలోని విరుద్ధాలను ఆయన ఏతి మూపారు. తప్పుస్వరూపాలు కాలిబాటలు లేనిచోట కాలిబాటలు తప్పులేనిచోట ఉన్నాయనీ, ఇళ్లు అంటుకున్నప్పుడు 30-40 గజాలదూరంలో ఉన్న కట్టుకుకాక, పర్యాంగుమేర నడవని కట్టు చేరలేని ఆ సాక్షులు చెప్పినదానినిబట్టి వారి వాదనకు పటమలేదని అర్థం అవుతోంది.

ఏతి లోపడిన రిపోర్టులను పరిశీలించి తీసికొనే వీలు లేదనటం, ఆ పత్రికా వార్త యిచ్చిన ఉద్దేశంతో తాము చూసిన విషయాలనుబట్టి రాయడ్డు ముద్దాయిలు, అదిగ బ్కా జమాల్ వార్త మాత్రమేనని అన్నారు. అయితే ఈ వార్తలోని విషయాలను ప్రాసిక్యూషన్వారు ఉపయోగించుకున్న విషయాన్ని ఆయన అంగీకరించారు.

ముఖ్యమంత్రి, తదితర అధికారులురావడం ఊహజనే. అది వారిబాధ్యతకూడ. వారు అక్కడ ఒక పరిశీలన చేయవలసిన అవసరం లేదు. కాని జనరల్గా చూడడానికి వచ్చారు. ముద్దాయిలు నిందితులా, కాదా అనే విషయం పరిశీలించడానికీ, ముఖ్యమంత్రి, తదితరుల రాకకూ సమేయంలేదు. కాబట్టి ఈ విషయాలపై సాక్ష్యానికి ఈ కేసులోతావులేదు. అందువల్ల పై పరిస్థితుల దృష్ట్యా 10 వ తేదీఉదయం ముద్దాయిలు కుట్ర జరిపారని రుజువు అౌతోంది.

సుబ్బారావు ఇళ్లు తగులబెట్టుకొనడానికి సంబంధించిన కేసులో ఆయన వాదిస్తూ, అమీనాబీ సాక్ష్యానికి కావాలిసినంత ఆధారం ఉన్నదన్నారు.

ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితిని గురించి కొంత వాద ప్రతివాదం ఉన్న విషయం ప్రస్తావించి, చల్లా రాఘవమ్మ యిల్లు ఎక్కడ వున్నదీ, మూడు నాలుగు ముద్దాయిలు ఆ ప్రాంతంలోనే నివసించలేదన్న విషయాన్ని గురించి ఇన్స్పెక్టరు గీచిన స్కెచ్ మ్యాపును పేర్కొన్నారు. వీటికి సంబంధించి ఒకటి, రెండు చిన్న విషయాలలో తప్ప, మిగతా విషయాలలో వాద ప్రతివాదనలకు తావులేదన్నారు.

సుబ్బారావు కీరసనాయిలు బుడ్డి తీసికొని తల్లితో కలిసి తన యింటికి వెళ్లడం, వారు యింటిముందుకు తిరిగిరాగానే ముద్దాయిలు యిల్లు అంటుకొనడం చూసినట్లు ప్రాసిక్యూషన్ 2, 3, 4 సాక్షులు చెప్పారు. వీరి సాక్ష్యాలను నమ్మే వీలులేదని డిఫెన్స్ వారు వాదించారు. నిజంగా వారు యింటికి నిప్పు అంటించడమనుకొంటే, ఆ పనిని ఇతరులకు వారు ప్రదర్శించనక్కరలేదని డిఫెన్సువాదం. అయితే తన యింటి చుట్టుప్రక్కలవారు తమను చూస్తున్నారన్న విషయం ముద్దాయిలకు తెలియదు, ఆరోజు అమావాస్య, అర్ధరాత్రి. ఆ సమయంలో చుట్టుప్రక్కలవారు మేల్కొనేవున్నారన్న విషయం ముద్దాయిలకు ఏం తెలుసు? కాని చుట్టుప్రక్కలవారు మేల్కొనే ఉన్నట్లు వారిసాక్ష్యాలు తెలియజేస్తున్నాయి.

"నాలుగనముద్దాయి రాఘవమ్మ ఆరోజు సాయంకాలం 6 గంటలకు యిల్లుచేరింది. అంతకుముందు రెండవ ముద్దాయి కుట్రలో ఉన్నాడు: అందువల్ల సుబ్బారావు తన తల్లిప్రక్కన యిల్లు తగలబెట్టే విషయం చెప్పిఉండాలి అందువల్లనే ఆమె సామాను సర్దుకొనడం జరిగింది. అంటే ఎవరూ భాళీచేయనప్పుడు ఒక్క సుబ్బారావుయింట్లో వారుమాత్రమే పొమానుతిసి కొన్ని బయట పడవేశారు. వారు ఎందుకు భాళీచేశారు? ఎవరో అయిల్లు తగలబడుతుందని చెప్పడమే అందుకుకారణం. ఆ విషయం చెప్పింది నాలుగవ ముద్దాయి.

ఈ విషయాన్ని తాము ఎవరికీ చెప్పకపోవడానికి కారణం ముద్దాయి సుబ్బారావువల్ల భయమేనని ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పారు.

సుబ్బారావు, రాఘవమ్మ తమ యింటిని తామే అంటించుకొనడం వేరంకాదని డిఫెన్స్ వాదం. తనయింటిని తగలబెడితే చుట్టుప్రక్కల యిల్లుకూడా తగలబడవచ్చు నని ముద్దాయిలెరుసు. ఈసందర్భంలోఅలహాబాద్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల తీర్పులను చదివి వినిపించారు. ఈసాక్షాను ముద్దాయి తగలబెట్టుకొని చుట్టుప్రక్కల ఇళ్లు ఏదీ అందుకొన్నప్పుడుకూడా ముద్దాయి వేసుద్దని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇక్కడ అదే వరిస్థితి. ఈ కేసులో ముద్దాయిలకు ఇతరుల యిళ్లు తగలబెట్టాలన్న ఉద్దేశం ఉండకపోవచ్చు. కాని అది నట్టనడి వేసవికాలం ఆ యింటి చుట్టూ లాటియాకుల యిళ్లు క్రిక్కిరిసి ఉన్నాయి. తమ యింట్లో నిప్పు అంటుకొంటే "తక్కిన యిళ్లకుకూడ ప్రమాదం లేకపోలేదని ముద్దాయిలకు తెలుసు అయితే ఈ సందర్భంలో లక్కిన యిళ్లు తగలబడకపోయినా ఆ ప్రమాదం లేకపోలేదు. వీరు చేసిన పని ఆ ప్రాంతం ప్రజలబందరనీ భయభ్రాంతులను చేసింది. అందువల్ల వీరు నేరస్థులే."

దీనితో ఈ రెండు కేసుల విచారణ పూర్తయింది. తీర్పు 19-వ తేదీకి వాయిదా వేశారు.

"కాశ్మీర్ పై పాక్ నాయకుల వైఖరి బిర్రబిగిసి లేదు"

జయప్రకాశ్ ప్రకటన: పాకిస్తాన్ లో పర్యటనానంతరం ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, సెప్టెం 12: "కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ ప్రభుత్వ నాయకుల వైఖరి మరీ అంత బిర్రబిగిసి లేదనీ, అర్థవంతమైన సమాలోచనలకు అస్కారం కలదనీ, మాకు అనిపించింది" అని వారంరోజులపాటు పాకిస్తాన్లో పర్యటించి, నేడు ఇక్కడకు తిరిగివచ్చిన అనధికార సుహృద్భావ సంఘం నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తెలియజేశారు.

శ్రీ జయప్రకాశ్ అంతకుముందే సిద్ధం చేసుకున్న ఒక ప్రకటన చదువుతూ ఇంకా ఇలా తెల్పారు. "సమష్టి సంక్షేమం, మంచి ఇరుగుపొరుగుతనం ప్రాతిపదికగా భారతదేశంతో సంబంధం కలిగిఉండాలన్న కోరిక పాకిస్తాన్లో స్థూలంగా ఉన్నదని మేము సంతృప్తి చెందాం.

"అయితే కాశ్మీర్ వివాదం గౌరవప్రదంగా పరిష్కారం అయినప్పుడే అలాంటిసంబంధం సాధ్యంకాగలదని కూడా మాకు స్పష్టంచేయబడింది.

"పాకిస్తాన్తోకల చిక్కులు త్వరలో అంతమొందుతాయన్న ఆశలు కల్పించటం మా అభిమతంకాదు. అయినప్పటికీ, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు కుదుర్చుకునే ప్రయత్నం ప్రారంభించడానికి సమయంవచ్చిందని మాకు నమ్మకం కలిగింది."

శ్రీ నారాయణ్కు, ప్రతినిధివర్గంలోని ఇతరసభ్యులకు స్వాగతం చెప్పేందుకు పాలం విమానాశ్రయానికి వచ్చినప్రముఖులలో చీఫ్ అబ్దుల్లా, మన దేశంలోని పాకిస్తాన్ హైకమీషనర్ కూడా ఉన్నారు.

శ్రీ నారాయన్, వితీఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి విరాకరిస్తూ, తాము వినిపించిన ప్రకటనలో ఉన్నదానికి మించి మరేమీ చెప్పజాలమన్నారు.

శ్రీ జయప్రకాశ్ ఈ నేత లాహోర్లో మాట్లాడుతూ భారత, పాకిస్తాన్ దేశాలు "కాశ్మీర్ సమస్యపై అనుసరిస్తున్న వైఖరి మరీ బిర్రబిగిసి ఉండటంచేత, ఆ సమస్య పరిష్కారానికి బొత్తిగా జవకాశం ఉండటం లేదు"న్నారు,

ఈ వైఖరిని సడలించి, కాశ్మీర్ వివాద పరిష్కారాన్ని సుగమం చేసేనిమిత్తం, భారత-పాకిస్తాన్ దేశాలు సహకరించదగు అవకాశాలు పరిశీలించడానికి తాము పాకిస్తాన్ వచ్చామని ఆయన లాహోర్ హైకోర్టు న్యాయవాదుల సంఘాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ తెల్పారు.

ఈ దశలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అన్న మీమాంస నిరర్థకమని ఆయన చెప్పారు. ఉభయదేశాలు అభివృద్ధి సాధించ గలిగేందుకు ఈ సమస్యకు "రాజకీయ పరిష్కారం కుదుర్చుకో" తగునని సూచించారు.

భారత, పాకిస్తాన్ దేశాలకు, కాశ్మీర్ ప్రజలకు ఆమోదనీయము, గౌరవప్రదము అయిన పరిష్కారం సాధించాలంటూ షేక్ అబ్దుల్లా చేసిన సూచనను తాము అభిమానిస్తున్నట్లు శ్రీ నారాయణ్ చెప్పారు.

"త్రికరణశుద్ధిగా కృషిచేస్తే" ఆలాంటి పరిష్కారం సాధ్యంకాగలదని ఆయన పునరుద్ఘాటించారు. అయితే అది, అధినాయకుల స్థాయిలో మాత్రమే సాధ్యంకాగల పరిష్కారమన్నారు.

ఈ సందర్భంలో అధినాయక సమావేశానికి తగు ప్రాతిపదిక రూపొందించే నిమిత్తం, ఉభయదేశాల విదేశాంగ మంత్రులు సమావేశం కాదగునని శ్రీ జయప్రకాశ్ సూచించారు.

రష్యాపై నింద ప్రచారం

చైనా ఏటా 50 కోట్ల డాలర్లుఖర్చుచేస్తున్నట్లు వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 13: నల్లమందు అక్రమవ్యాపారంమీద చైనా ఏటా 50 కోట్ల డాలర్లు సంపాదించి, ఆ మొత్తాన్ని రష్యాను దుమ్మెత్తిపోసే ప్రచారానికి వినియోగిస్తోందని, సోవియట్ కమ్యూనిస్టుపార్టీపత్రిక ప్రావ్దా నేడు వెల్లడించింది.

టోకియోలోని, తవు విలేఖరి వ్రాసినట్లు ఒక వ్యాసాన్ని ప్రావ్దా ప్రచురించింది, ఇతను 1958 లో చైనా సందర్శించారు. చైనా భారీ ఎత్తున నల్లమందు వండిస్తోందని ఇతను పేర్కొన్నాడు.

ఈ మందు వ్యాపారంలో వచ్చే బ్రహ్మాండమైన లాభాన్ని సోవియట్ వ్యతిరేక ప్రచారం చేసే గులాములకు, విచ్ఛిన్నవాదులకు సహాయంగా ఇస్తోందని ఈ విలేఖరి వ్రాశాడు.

మత్తుమందుల వాడకంపై వ్యతిరేక ఉద్యమాన్ని నడిపే జాపన్ జాతీయసంఘం అధ్యక్షుడు సుసుకిగువారా, ప్రపంచంలో నల్లమందు చెలామణిని నిస్తారంగా పెంచే దేశాలలో ప్రధానమైన దేశంగా చైనా తయారైందన, ఈ మత్తుమందులను ఆగ్నేయ ఆసియాకు రవాణాచేస్తోందని, కొంత భారీప్రమాణంలోనే అమెరికాకుకూడా చేరుతుందని అన్నట్లు ఈ విలేఖరి తెలిపాడు.

ఆర్థికమంత్రి విదేశ యాత్ర

లఘుపరిశ్రమలస్థాపనావకాశాల పరిశీలన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13: భారీ విద్యుత్ కర్మాగారము, సింథెటిక్స్ (డ్రగ్సు) కర్మాగారము చుట్టూ లఘుపరిశ్రమావకాశములుగూర్చి చెకోస్లోవేకియా, రష్యాల పర్యటనలో ఆర్థికమంత్రి డా. యం. చెన్నారెడ్డి పరిశీలించనున్నట్లు తెలుస్తోంది.

డాక్టర్ రెడ్డి 15 వ తేదీన చెకోస్లోవేకియా, రష్యాలలో 15 రోజుల పర్యటనకు బయలుదేరుతున్నారు. ప్రాగ్లో జరుగుతున్న ప్రపంచ పారిశ్రామిక ప్రదర్శనమును సందర్శించి వివిధ పరిశ్రమలను గమనించనున్నట్లు, చెకోస్లోవేకియాలో రామచంద్రపురంలో విద్యుత్ కర్మాగారము నమీపములో అనుబంధ పరిశ్రమల స్థాపనావకాశాలు గూర్చి అధికార్లతో చర్చించనున్నట్లు అర్థికమంత్రి తెలియజేశారు. అదే విధంగా రష్యా వెళ్లినప్పుడు సింథెటిక్ (డ్రగ్సు) ఫాక్టరీకి అనుబంధముగా పరిశ్రమల స్థాపన గూర్చి చర్చిస్తామన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి పర్యటన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఉపకరించగలదని ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధితో అన్నారు. విదేశీ సహకార అవకాశాలను పరిశీలించే నిమిత్తము ఒకరిద్దరు ఇతర మంత్రులను విదేశాలకు పంపదలచినట్లు గూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

కరువు భత్యం పెంపకం ఏర్పాట్లు

మజ్దూర్సంఘ్ కార్యదర్శి గోవిందాచారి అసంతృప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 12: ఎలక్ట్రిసిటీ, పి. డబ్ల్యు. డి. కార్మికులు, వాటర్ వర్క్స్ హౌస్, పి. డబ్ల్యు. డి. డిపారుమెంటుల కార్మికులకు సెప్టెంబరు నెల నుండి 80 శాతం కరువుభత్యాన్ని ప్రాంతపరిక వేతనంలో విలీనంచేస్తూ, కరువు భత్యాన్ని రు. 5 లు పెంచుతూ ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రకటన ఏలబూత్రం సంతృప్తిని కర్గించటంలేదని ఆంధ్రప్రదేశ్ మజూరుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. గోవిందాచారి నేడొక ప్రకటన చేశారు.

మజూర్సంఘ్ కోరుతున్న కొత్త రేటు: కరువు భత్యాన్ని 1-11-1961 నుండి ప్రాథమిక వేతనంలో విలీనం చేయాలి.

జీవన వ్యయసూచి ఆధారంగా నూరు శాతం పరిహారం ఇస్తూ, కరువుభత్యాన్ని పెంచాలి. రేపో కరువుభత్యాన్ని, జీవన వ్యయసూచితో ముడిపెడుతూ విషయాన్ని తుది నిర్ణయం చేసుకునేలోపలకు ఎడాక్ ప్రాంతరికపై రు. 100 వ వరకు వేతనం ఉన్నవారికి 10 శాతం రు. 15 లు, అంతకు రు. 200 వరకు ఉన్నవారికి రు. 20 లు చొప్పున కరువుభత్యాన్ని పెంచాలి.

పైవిధంగా కోరుతూఉండగా ఇటీవల ప్రభుత్వంత్రింద పని చేస్తున్న ఎస్. బి. టి. లు ఇతర ఉద్యోగులకు కరువుభత్యాన్ని ఏ రోజు నుండి పెంచాలో కనీసం ఆ రోజునుంచైనా కార్మికులకు పెంచకపోవటం కార్మికులన్నిని వంచించటం అన్న మరేమీ కాదని శ్రీ గోవిందాచారి పేర్కొన్నారు.

పాలకవర్గాన్ని పరిశీలనకాని ప్రాంతం పరిధిలో ఇటువంటివారు ఇటువంటివారు, అలాంటప్పుడే నమ్మి చేయాలని సంప్రదాయపు తలపులు తెరవే ఉంటుందని అయన తెల్పారు. ప్రభుత్వానికి గతంలోనుండి కరువు భత్యం పెరుగుదలను ఇవ్వాలనే కోర్కె సమస్య నీయుంకాదనిలోపోస్తే కనీసం ఈ క్రింద నాటి నైనా ఆలోచించవలసిన అంగీకరించాలి:— 1-11-1961 నుండి 80 శాతం కరువు భత్యాన్ని ప్రాథమిక వేతనంలో చేర్చాలి.

ప్రభుత్వం ప్రకటించిన విధానాలు, వేతన ఒప్పందం 1934 నవంబర్ 1 వ తేదీనుండి అన్నారు.

పారిశ్రామిక సంబంధాలు పెంపొందించటానికి అంగీకరించి, ప్రభుత్వం కనీసం ఈ విధంగా నైనా ప్రవర్తించటానికి తిప్పుకుతాం అంగీకరించి సమ్మెను అర్థించాలి.

ఆరిక స్థాయి బట్టి వెనుకబడినతనం

హైకోర్టులో శ్రీ లచ్చన్న రిట్ దరఖాస్తు

హైదరాబాద్, సెప్టెంబరు 13:— ప్రాథమికవిద్యా అనంతరము ఇచ్చే విద్యా వేతనాలకు కులంగాక ఆర్థికస్థితిని అధారంగా తీసుకొనాలని భారత ప్రభుత్వము జారీచేసిన అదేశము చెల్లదనటూ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. లచ్చన్న వేసిన రిట్ దరఖాస్తును హైకోర్టులో న్యా. గోపాలకృష్ణన్ నాయక్ దాఖలు చేసుకున్నారు.

ఈ పుట్టుర్పు ఫలితముగా సాంఘికంగా, విద్యాపరముగా వెనుకబడిన అగతులు భవిష్యత్ దెబ్బతినాలంటే రిట్లో అర్జీదారుడు తెలియజేశారు. అందువలన ఈ పుట్టుర్పు రద్దుచేయుటకు పూర్వపు ఇచ్చిన వెనుకబడినవారి జాబితాను కొనసాగించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని, రాష్ట్రప్రభుత్వాన్ని అదేశించాలనికూడా అర్జీదారుడు అభ్యర్థించాడు.

"కొక్కినాప్రాంతంలో టర్కిష్ సైప్రట్ లకు ఆహారపదార్థాలు

కావలసినంత సప్లై చేయగలమని జనరల్ తిమ్మయ్యకు మకారియోస్ హామీ

కొక్కినా (నాయ్ వ్య సైప్రస్), సెప్టెంబరు 13: కొక్కినాప్రాంతంలోని టర్కిష్ సైప్రట్లకు కావలసినంతగా ఆహార పదార్థాలను సప్లై కానిస్తామని సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్, సమితి సేవాసతి జనరల్తిమ్మయ్యకు హామీ ఇచ్చారు. ఒకవేళ టర్కిష్ సైప్రట్లు ఆహారం కొనుక్కోలేకపోతే, అందుబాటయ్యే ఖర్చుకూడా తాము భరిస్తామని మకారియోస్ చెప్పినట్లు జనరల్ తిమ్మయ్య వెల్లడించారు.

టర్కీప్రభుత్వం ఏదైనా సహాయంపంపదలిస్తే, ఆ సహాయం మామూలు మార్గాల ద్వారా, మామూలుగా రావలసిన రేవులకు—కొక్కినాకుపరిసరి గాకుండా సప్లైవుచ్చుకోడానికి అభ్యంతరం లేదనికూడా మకారియోస్ చెప్పారట.

సైప్రస్ అధ్యక్షునితో తానుజరిపిన చర్చల సారాంశాన్ని జనరల్ తిమ్మయ్య, వెం

రాజధాని వార్తలు

పరిపాలనాసంస్కరణలపై ప్రశ్నావళి

సెప్టెంబరు 25 వరకు సమాధానాలకు గడువు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 11: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు ఏర్పాటుచేసిన పరిపాలనా సంస్కరణలసంఘం ఈ వ్యవహారంలో ఆసక్తిగల్గిన వారిమండి సెప్టెంబరు 25 లోగా సమాధానాలు కోరుతూ ఒక ప్రశ్నావళిని జారీచేశారు.

ఈ సంఘానికి రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షులు.

వివిధ స్థాయిలలోఅంటే సచివాలయం, శాఖాధిపతులు, ప్రాంతీయ, జిల్లా, తాలూకా గ్రామస్థాయిలోవున్న ఇప్పుడున్న పరిపాలనా యంత్రాంగము శీఘ్రరాజ్యములో ప్రజాస్వామ్య ప్రభుత్వము నిర్వహించవలసిన బాధ్యతలకు ఎంతవరకు అనుగుణమైనదీ లేకపోతే ప్రధానమైన లోపాలుఏమి వాని నివారణకు సూచనలు ఏమిటవేది ఈ ప్రశ్నావళిలో ఒక ప్రధానమైన ప్రశ్నగావున్నది.

సంఘం తయారుచేసిన ప్రశ్నావళిలోని కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు ఇలావున్నాయి.

సచివాలయం ఉద్యోగులు, కార్యనిర్వహణ ఉద్యోగుల మధ్య మధ్య మారుస్తూవుండటం అవసరమా ? అటువంటి మార్పులవల్ల పరిపాలనా పాటవం ఎల్లా పెరుగుతుందో చెప్పగలరా ?

సామ్యవాద సరళి సమాజస్థాపన జాతీయ లక్ష్యంగా అంగీకరించిన ఫలితముగాను, దేశ ఆర్థికవ్యవస్థ ప్లానింగ్ అభివృద్ధిలో పరిపాలనా యంత్రాంగముయొక్క బాధ్యత ఎక్కువైన దృష్ట్యాను ఇటీవలచేసిన మార్పులు చాలవా లేకపోతే మార్పులలో లోపమేమి వానిని భర్తీచేయడం ఎట్లా ?

పథకములు సక్రమముగా అమలు జరుగుటకు సరియైన ఆజమాయిషీ సలహాలు వుండేందుకు అవసరమైనచర్యలు ఏమి ? అందుకు మీ సూచనలు ఏమి ?

వివిధశాఖల నిర్వహణను పరిశీలించుటకు ప్రత్యేకమైన తనిఖీ ఏజన్సీ అవసరమా ? అవసరమైతే ఆ ఎజన్సీ స్వరూప స్వభావాలు ఎల్లా వుండాలి తనిఖీ ఎల్లా జరగాలి ?

రాష్ట్ర పరిపాలనపై పంచాయతీ రాజ్య ప్రభావ ఎంతవరకువున్నదీ సమగ్రంగా చెప్పగలరా.

వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాలు కట్టుదిట్టముగా అమలు జరుగుటకు మీ సూచనలేమి ? వివిధ కార్యాలయాలల్లో దుబారా తగ్గించుటకు మీ సూచనలేమి ?

విదేశీపెద్దలకు పౌర సన్మానం ఖర్చులు

రెండువంతులు భరించుటకు కేంద్రం అంగీకారం

హైదరాబాద్, సెప్టెంబరు 12: విదేశీ పెద్దలకోసము ఏర్పాటుచేసే పౌరసన్మానమునకు అయ్యేఖర్చులో మూడింటరెండువంతులు భరించడానికి భారత ప్రభుత్వమువారు అంగీకరించారు. ఒకవంతు ఖర్చును పౌరసన్మానము చేసే స్థానికసంస్థ భరించవలసి వుంటుంది.

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ప్రాటికల్ సమావేశములో ఈవిషయం చర్చించబడింది. ఖర్చు చిన్న సన్మానాలకు రు 10 వేలు,పెద్ద సన్మానాలకు రు 20 వేలకు దాటకూడదని నిర్ణయానికివచ్చారు. ప్రాటికల్ సమావేశనిర్ణయాన్ని హైదరాబాద్ కార్పొరేషన్ స్థాయి సంఘం ఆమోదించింది.

జైసూర్య పేరహోమియోపతి కళాశాల

ఆడ్‌హాక్ సంఘం ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 13: ఢా జైసూర్యపేర హోమియోపతి కళాశాలను ప్రారంభించాలని ఈ క్రిందివారు, ఆడ్‌హాక్ సంఘం సభ్యులు సమావేశమై నిశ్చయించారు. సమావేశానికి స్వర్గీయ జైసూర్యభార్య డా. ద్వారకాబాయి గూడా హాజరయ్యారు.

న్యా. జగన్మోహనరెడ్డి, న్యా. మహమ్మద్ మీర్జా, శ్రీ వట్టాభిరాం, కర్నల్ డా. వాఘ్రే డా. బంకట్‌చంద్ర, శ్రీ పి. జె. జె. రాజు డా. అక్బరుజ్ జమాన్, పి. హనుమంతరావు హాజరైనారు.

కళాశాల స్థాపకగార్కి మూడునెలల్లో నివేదికను సమర్పించగోరుతూ శ్రీ పి సత్యనారాయణరావు అధ్యక్షతక్రింద ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

భారత సొలిసిటర్ జనరల్ మృతికి సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఇవాళ మధ్యాహ్నం జరిగిన సర్వసభ్య సమావేశములో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం భారత సొలిసిటరు జనరల్ శ్రీ షెచ్. జున్. సన్యాల్ మృతికి సంతాపము తెలుపుతూ తీర్మానము చేశారు. తీర్మానమును ప్రవేశపెడుతూ సంఘం అధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం కీర్తిశేషులు శ్రీ సన్యాల్ ప్రతిభను కొనియాడారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone:Madras:22244&21747; Hyderabad: 42703.

నిరాశ్రయుల బిడ్డలకు సహాయపథకం

హైదరాబాద్, దర్శి సమితిలో అమలు

హైదరాబాద్, సెప్టెంబరు 11: నిరాశ్రయులైనవృద్ధుల, అవధ్యులు పిల్లలకు సహాయపడేందుకు భారతప్రభుత్వము ఇచ్చే సహాయంతో హైదరాబాద్‌లో మేయర్ అధ్యక్షతన ఒక సంఘము, గ్రామీణప్రాంతములో నెల్లూరుజిల్లాదర్శి పంచాయతీసమితి ప్రాంతముఎన్నుకోబడినవని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ పత్రికాప్రతినిధులకు తెలియజేశారు.

ఇవాళముఖ్యమంత్రి మందిరములో ఈపథకము వివరాలను ఆలోచించడానికి ఆర్థికమంత్రి డాక్టర్ నుంరి చెన్నారెడ్డి, సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి, కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, ఆర్థికశాఖ కార్యదర్శి, శ్రీ యం. ఎ. అబ్బాసీ ప్రభృతులు సమావేశమయ్యారు.

ఈ పథకము అమలుకు భారతదేశమంతటారు 2 కోట్లు కేంద్రప్రభుత్వము కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌కు ఈపథము పకారము ఏటా రు 10 లక్షలు లభించవచ్చు. మూడవ ప్రణాళిక రెండుసంవత్సరాలలో రు 20 లక్షలు కేంద్రప్రభుత్వము ఈ పథక ముక్రింద వ్యయంచేస్తుంది. మొత్తము అయ్యే ఖర్చులో నూటికి 25 వంతులు స్థానికులు భరించాలి. నిరాశ్రయులకు వృత్తులకు కల్పించడము. ఉద్యోగాలు చూపించడము, జీవితమార్గాన్ని చూపడము ఈ పథకముయొక్క ముఖ్య ఉద్దేశ్యము. దీనికి తోడు నిరాశ్రయులైన వృద్ధులకు ఇచ్చే ఉపకారవేతనాల పథకముకూడా అమల్లోవుంటుంది.

గుంటూరులో ఎ. ఐ. సి. సి సమావేశ సన్నాహాలు

హైదరాబాదు, సెప్టెంబరు 9: నవంబరు 7, 8, 9 తేదీలలో గుంటూరులో అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశాల సందర్భంలో అక్కడ ఒక నూతన పట్టణం అవతరించనున్నది. ప్రతినిధుల వసతికి ప్రత్యేకమయిన విశాలమయిన పందిరి ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన ముఖద్వారంపై "అమరావతి స్తూపాలు" చెక్కబడుతాయి. సినీనటుడు శ్రీ జగ్గయ్య పాంస్కృతిక కార్యక్రమాలకు అధ్వర్యం వహిస్తారు.

రాష్ట్ర ఖాదీ-గ్రామపరిశ్రమలమండలి, వివిధ ప్రభుత్వశాఖలు తమ కార్యకలాపాలు నివరించే చిత్రాలను పుంచుతాయి. ఆంధ్రుల చరిత్ర తాలూకు వివిధ ఘట్టాలు ప్రదర్శనలో చూపబడుతాయి.

నల్గొండ జిల్లాలో ఆహారపరిస్థితి

హైదరాబాద్, సెప్టెంబరు10:నల్గొండ జిల్లాలో హీనమవుతున్న ఆహారపరిస్థితిని ఎరుకపరచుటకు, భూమిశిస్తు బకాయి వసూళ్ళను నిలుపుచేయవలసిన అవసరాన్ని నచ్చచెప్పుటకు ఈ వారములో ముఖ్యమంత్రిని నల్గొండజిల్లా పంచాయతీసమితుల అధ్యక్షులు కలుసుకొనబోతున్నారు. 4వేలకు మించి జనాభావున్న గ్రామాల్లో వౌకధర దుకాణాలను ఏర్పాటుచేయాలనికూడా వీరు కోరదలచారు.

ఇటీవల అడ్డిస్‌అబాబాలో ఆఫ్రికా సమైక్యతాసంస్థ అత్యవసర సమావేశం ప్రారంభమయ్యేముందు ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ, కాంగో ప్రధాని శ్రీ షోంబేతో ఇ గోష్ఠి సమాలోచనలు జరుపుతున్నప్పటి చిత్రం. (ఫొటో: యు. పి. ఐ.)

ప్రజాశ్రేయస్సుకు ఇతోధికంగా తోడ్పడేదే సహకారోద్యమం

అభివృద్ధికి కృషిచేయాలని సభ్యులకు శ్రీ ఏ. సి. హితవు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 12: సహకార సంఘాల సభ్యులు సహకారోద్యమం యొక్క ఉన్నత ప్రమాణాలను అంటిపెట్టుకుని ఉండాలని, ఈ ఉద్యమాన్ని గట్టిపునాదిపై నిలబెట్టటానికి సాయపడాలని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. సహకారోద్యమం ప్రజా సంక్షేమాభివృద్ధికి విస్తారమైన అవకాశాలను కల్గిస్తున్నదని ఆయన చెప్పారు. అందువల్ల సహకార సంఘాలను సరియైన మార్గంలో అభివృద్ధి పరచటం సభ్యుల పౌరుకర్తవ్యమని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ సుబ్బారెడ్డి నిన్న సాయంత్రం నెల్లూరు సహకార నూలుమిల్లుల డైరెక్టర్ల మండలి తొలి సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు. నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఈ సమావేశం జరిగింది. డైరక్టర్లమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. గోపాలకృష్ణయ్య అధ్యక్షతవహించారు. అంతకు ముందు ఈ మిల్లుల పోషకుల సర్వసభ్య సమావేశం జరిగింది. అందులో ఇటీవల నమోదుచేయబడిన సహకారసంఘం నియమావళిని చదివారు. ఈ సర్వసభ్య సమావేశానికి శ్రీ టి. రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తృతీయప్రణాళికలో ఆరు సహకార నూలుమిల్లులను ఏర్పాటుచేసే పథకం క్రింద నెల్లూరులో ఈ మిల్లులు ఏర్పాటుచేయబడుతున్నాయని, దీనికి రు 60 లక్షలు ఖర్చవుతాయని, ఇది చేనేతపనివారి అవసరాలను తీర్చడానికి ఉద్దేశింపబడిందని తెలియచేశారు.

ఈ మిల్లుల స్థాపనకు నెల్లూరుజిల్లాలోని వారు బైటివారు. సహకార సంస్థల వద్దనుండి తగు వాటాధనం లభించగలదని ఆశిస్తున్నామని మంత్రి తెల్పారు. ఈ సందర్భంలో ఆయన నెల్లూరుజిల్లాలో సరిగా పనిచేయకుండా ఉన్న పెక్కు సహకార సంఘాలను గూర్చి ప్రస్తావించారు. సహకార సంఘాలలోని దోషములను నిర్మూలించి, సంఘాలను పునరుజ్జీవింపచేయాలని ఆయన సభ్యులనుకోరారు. దేశాభివృద్ధికి, సామాన్యుడి యొక్క అనేక అవసరాలను తీర్చడానికి సహకారోద్యమం అవసరమైనదని తాము భావిస్తున్నామని ఆయన చెప్పారు.

చీరాల సహకార నూలుమిల్లుల అధ్యక్షుడు శ్రీ ప్రగడకోటయ్య మాట్లాడుతూ నూలు కొరతవల్ల చేనేత పనివారు నిరుద్యోగులుగా ఉండవలసి వస్తున్నదని, వారి అవసరాలను తీర్చడానికి అనేక సహకార నూలుమిల్లులు ఏర్పడుతున్నందుకు సంతోషిస్తున్నామని చెప్పారు.

నూలు మిల్లులు విజయవంతంగా పనిచేయాలంటే ప్రభుత్వం వద్దనుండి తగు ఆర్థిక సహాయాన్ని తెచ్చుకోవటం అవసరమని ఆయనచెప్పారు. ప్రాథమిక చేత పనివారల సహకార సంఘాలు ఎక్కువ వాటా ధనాన్ని సేకరించలేవని, ఇప్పటికే ప్రాథమిక, కేంద్ర సహకారసంఘాలు మూడు సహకార నూలు మిల్లుల్లో రు 55 లక్షలను పెట్టుబడి పెట్టాయని, ఇంకా రాబోయే నూలు మిల్లులకు అవి డబ్బు సమకూర్చలేవని ఆయన తెల్పారు.

ప్రాథమిక, కేంద్ర చేనేత పనివారల సహకారసంఘాలు రాష్ట్ర కేంద్రభూమి తనఖా బ్యాంకు అప్పుపత్రాలు, ప్రభుత్వ బుణాలు, జాతీయ పొదుపు పత్రాలలో పెట్టిన రిజర్వు నిధిని ఈ కొత్త మిల్లులకు వాటాధనంగా మళ్ళించడానికి అనుమతించాలని శ్రీ కోటయ్య సూచించారు.

తక్షణచర్యగా వెంటనే యంత్ర సామాగ్రికి ఆర్డర్లుయివ్వటానికిగాను రాష్ట్రప్రభుత్వం ప్రతి సహకార నూలుమిల్లుకు కనీసం రు 5 లక్షలచొప్పున యివ్వాలని ఆయన సూచించారు. సహకార సంచదార మిల్లుల విషయంలో ప్రభుత్వం రైతులు వాటాధనం యివ్వటానికి సాయపడుతున్నది. చేనేత రంగంలోని పనివారికి కూడా ప్రభుత్వం ఇటువంటి సహాయాన్ని యివ్వాలని శ్రీ కోటయ్య సూచించారు.

రాష్ట్ర చేతిమగ్గాల డైరక్టరు శ్రీ సి. జోసఫ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి మిల్లు కదుళ్ళ శక్తిని పెంచాలని కోరారు. ఆంధ్రా చేనేత పనివారల సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. జనార్దనరావు ఎక్కువ మంది చేనేత పనివారిని సహకార రంగంలోనికి తీసుకుని రావటానికి మరుకైన ఉద్యమాన్ని నడిపించాలని సూచించారు.

ప్రారంభంలో నెల్లూరు మిల్లుల అధ్యక్షుడు శ్రీ ఎస్. గోపాలకృష్ణయ్య మంత్రిని, ఇతర అతిథులను ఆహ్వానించారు. నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరక్టరు శ్రీ టి. గోపాలకృష్ణయ్య వందన సమర్పణ కావించారు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి మిల్లులవాటాధనం నిమిత్తం అక్కడికక్కడ వరుసగా 20 వాటాలు, 40 వాటాలు (ఒక్కొక్కటి రు 50) తీసుకున్నారు.

డైరక్టర్లమండలి అనేక తీర్మానాలు చేసుకున్నది. అందులో ఒకటి రాష్ట్రప్రభుత్వం, మిల్లులు సేరించిన వాటాధనాన్ని, రాష్ట్రం స్వంత ఆదాయమార్గాలనుండి యివ్వనప్రాథమిక పెట్టుబడిని 49 శాతం వాటాధనంగా చూడాలని, మిగతా 51 శాతం వాటాధనాన్ని కేంద్రప్రభుత్వం చేనేతపరిశ్రమాభివృద్ధికి యివ్వని నిధులనుండి యివ్వాలన కోరుతున్నది. రాష్ట్ర ఆర్థిక కార్పొరేషను యిచ్చే బుణాలకు సంబంధించిన వస్తుత నియమాలను సవరించాలని మరో తీర్మానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఆ సందర్భంలో ప్రతి సహకార నూలుమిల్లు ఆ కార్పొరేషను వద్దనుండి రు 30 లక్షల బుణాన్ని తెచ్చుకోగలదు.

సభకు శ్రీయుతులు: తాళ్లకోటి వీరయ్య, కాసిన నూకరాజు, ఏ. ఆంజనేయులు. బి వెంకట సుబ్బయ్య, అనెం వెంకటరెడ్డి, జి. వెంకట సుబ్బారెడ్డి, ఎన్. చంద్రశేఖరరెడ్డి. జి. చినరామయ్య. టి. రామకృష్ణయ్య. ప్రభృతులు హాజరైనారు.

జూద గృహాలపై దాడులు: అరెస్టులు

కొందరికి జైలు శిక్షలు

గుడివాడ, సెప్టెంబర్ 10: మచిలీపట్టణం డి. వై. ఎస్. పి. శ్రీ కె. ఎస్. రామారావుగారి ఆధ్వర్యాన గుడివాడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. మాధవరావు, గుడివాడ టౌను, తాలూకా డి. ఐ. ఎస్. లు శ్రీయుతులు ఎస్. వి. కృష్ణారావు, కె. గజరాజగార్లు ఇక్కడ ఒకే రోజు ఎనిమిది గృహాలమీద దాడిచేసి 40 మందిని అరెస్టుచేసి, 800 రూ. పట్టుకున్నారు. అర్ధాతి మరి కొన్నిచోట్ల దాడిచేసి వ్యభిచార నిరోధచట్టం కింద తొమ్మిదిచుంది మహిళలను అరెస్టు చేశారు. (స్వ. వి.)

విజయవాడలో జైలు శిక్షలు

విజయవాడ, సెప్టెంబరు 9: జూదం నేరాలకు 9 చుంచికి 4 వారాలు, వ్యభిచార నేరంక్రింద 14 మంది స్త్రీలకు 8 వారాలు జైలుశిక్షను విధిస్తూ ఈ పట్టణ సెకండ్ క్లాస్ ప్రిసైడింగ్ మేజస్ట్రేటు శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య నిన్న తీర్పు ఆచ్చారు. మరో 13 మంది రవుడీలకు రు 50 వంతున జరిమానాలను విధించారు. రహదారులపై ఆక్రమణదారులు 66 మందికి కూడ జరిమానాలను విధించారు. (స్వ. వి.)

గౌరవ మాజిస్ట్రేట్ కోర్టుల ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 12: న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సెప్టెంబరు 14 న జుబ్లీహిల్స్ మొదటి జటు గౌరవ మాజిస్ట్రేటు కోర్టులకు ప్రారంభోత్సవము జేస్తారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఏ పెన్ ఐనా బాగా వ్రాస్తుంది
పైలట్ సిరాతో
ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: కాథలిక్ సెంటర్, ఆర్మీనియన్ స్ట్రీటు మద్రాసు-1
IWT/PP/2189 R

మీ కోసమే తయారైనది...
కొత్త లైఫ్‌బాయ్
LIFEBUOY for health
సుందరమైన కొత్త కాగితపు పైమూత
పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారం
చూడండి మీప్రియమైన లైఫ్‌బాయ్ కొత్తసొంపు. సుందరమైన కొత్త కాగితపుపై మూత, పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకరంగల బిళ్ళ, మీకోసమే తయారైందనిపించుతుంది. దానితో స్నానం మీకు ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. కొత్త లైఫ్‌బాయ్ సబ్బును నేడే కొనండి!
ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యమువున్నది
హిందుస్థాన్ లివర్ ఉత్పత్తి.
L.46-14510

సహకారోద్యమంలో లోపాల సవరణ

తోడ్పాటుకు మంత్రి రామస్వామి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, సెప్టెంబరు 14: ప్రజలు, పెద్దలు సహకారోద్యమంపట్ల యిశోధిక శ్రద్ధ వహించి, ఆ ఉద్యమంలోని లోపాలను సవరించడంలో తోడ్పడవలసిందిగా మంత్రి శ్రీ తోట రామస్వామి విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ రామస్వామి మొన్న ఇక్కడకు వచ్చారు. వారి వెంట కొత్తగా ఎన్నికైన జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్ బి పి.కె. సత్యనారాయణరావు, శ్రీయుతులు సల్లా వెంకట్రావు, దంటు భాస్కరరావు, పెనుమత్స సత్యనారాయణరాజు, జె.వి.హెచ్. దీక్షితులు, వి. వెంకటేశ్వరరావు ప్రభృతులు వచ్చారు.

మంత్రిగారు రెండుచోట్ల ఉపన్యసించారు. సెంట్రల్ డెల్టా ఫిషర్స్, సెంట్రల్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయాలవద్ద మంత్రిగార్కి ఆ సంస్థల తరఫున, సెంట్రల్ డెల్టా వ్యవసాయకూలీ సహకారసంఘం తరఫున, మోటారువర్కర్ల తరఫున స్వాగత పత్రాలు సమర్పించబడినవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రయోగాత్మకంగా అమలు జరుపబడుతున్న మత్స్య పరిశ్రమాభివృద్ధి బృహత్పథకము విజయంపై, పేదవర్గాల వారికి ప్రయోజనకరమైన యిలాంటి సంక్షేమ పథకాల భవిష్యత్ ఆధారపడి వుంటుందని మంత్రి శ్రీ రామస్వామి అన్నారు. ఈ మత్స్యపరిశ్రమాభివృద్ధి బృహత్పథకంపట్ల కేంద్రప్రభుత్వము శ్రద్ధవహించి వున్నదని, ముందు ముందు కేంద్రము యిలాంటిసహాయము చేయవచ్చునని, గనుక ఈ పథకం అమలు విషయంలో అభివృద్ధిని గమనిస్తూ వుండవలసిందిగా ముఖ్యమంత్రి లేకు రావి మంత్రి శ్రీ రామస్వామి అన్నారు.

ఇతరదేశాలలో ఒకమైలు సముద్రతీరము వుంటే, కోటి రూపాయలు సంపాదిస్తుండగా మనదేశంలో రు 2000 లు కూడా ఆదాయము రావడములేదని ఆయన అన్నారు.

"సహకారోద్యమంలో అహంభావనీయులైన స్వార్థపరులు అక్కడక్కడ వుంటారు. ధనరుణ్ణి యోగము, బ్లాక్‌మార్కెటింగ్. సహకారసంఘాల సభ్యులలో సంకుచితబుద్ధి కలవారు వుంటము—యీ ఉద్యమంలో కొన్ని లోపాలు. ఈ లోపాలను సవరించడంలో తోడ్పడేనిమిత్తము ప్రజలు. పెద్దలు సహకారోద్యమంపట్ల యిలాధిక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు." అని మంత్రి శ్రీ రామస్వామి పి. కె. సి. సి. బ్యాంకువద్ద జరిగిన సభలో ప్రసంగిస్తూ చెప్పారు, శ్రీ సి: సత్యనారాయణరాజు స్వాగతపత్రాన్ని చదివారు.

లాల్‌బహదూర్‌తో సాదిక్ సమావేశం

జాతీయ మహాసభ వ్యవహారాలపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: కాశ్మీర్ ప్రధాని శ్రీ బి. ఎం. సాదిక్, జాతీయ మహాసభ కార్యదర్శి మీర్ ఖాసీమ్‌ను వెంటబెట్టుకునివచ్చి, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో నేటిసాయంత్రం సమాలోచనలు జరిపారు.

జాతీయ మహాసభ వ్యవస్థ వ్యవహారాలను గూర్చి, కాంగ్రెసులో విరీనంచేసే విషయమై దానిపై జరిగిన చర్చను గూర్చి సంప్రదింపులలో చర్చించబడినట్లు తెలుస్తోంది. నిన్న, నేటివేళలో శ్రీ సాదిక్, ప్రధానమంత్రిని కలుసుకోనటం ఇది రెండవసారి.

శ్రీ సాదిక్, కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లాతో కలిసి విందు ఆరగించారు.